నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
సోమవారం | ఏప్రిల్ 08.2024 | www.navatelangana.com

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం ఎంపిపి సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ ఉమేష్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధికారులు పూర్తి సమాచారంతో సకాలంలో హాజరుకావాలని కోరారు.

పోలీస్ గ్రీవెన్స్‌డే రద్దు

నవతెలంగాణ-నల్గొండటౌన్

పార్లమెంట్ఎన్నికలకు నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినందున ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవేన్స్ డే కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు ఎస్పీ చందనా దీప్తి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళిని దృష్టిలో ఉంచుకొని ప్రతి సోమవారం నిర్వహించే కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని, అలాగే పార్లమెంట్ ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసే వరకు అనగా జూన్ 6,2024 వరకు గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరగదని స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో ఉంచుకొని జిల్లా ప్రజలు ప్రతి సోమవారం వినతులను సమర్పించేందుకు జిల్లా కార్యాలయానికి రావొద్దని విజ్ఞప్తి చేశారు.

ప్రజా సమస్యలపై పోరాడే జహంగీర్‌ను గెలిపించండి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మిర్యాల భరత్

నవతెలంగాణ-మునుగోడు



నిత్యం ప్రజా సమస్యలపై పోరాడేజహంగీర్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మిర్యాల భరత్ కోరారు.ఆదివారం మండలకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడుతున్న సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను ప్రజలు ఆదరించి అత్యధిక మెజార్టీతో, ప్రశ్నించే గొంతును, పార్లమెంట్‌కు పంపాలని కోరారు.విద్యార్థి దశ నుండి 35 ఏండ్లుగా ప్రజల మధ్య ఉంటూ, ప్రజల పక్షాననిస్వార్థంగా నిలిచి, అనేక ప్రజా ఉద్యమాలు చేపట్టి, ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్యం చేసి, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందుండి పోరాడే వారన్నారు.సాగునీరందించే పాలమూరు-రంగారెడ్డి, ఎస్ఎల్‌బీసీ, ఉదయసముద్రం,బస్వాపురం, గంధమల్ల దేవాదుల, ప్రాజెక్టులు పూర్తి చేయాలని, విద్య, వైద్యం ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై, పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఆయనకు, సీపీఐ(ఎం)కు ఉందన్నారు.ఈ నియోజకవర్గంలో, భిన్న పార్టీల అభ్యర్థులు పోటీ చేస్తున్నప్పటికీ, వారు స్వార్థ ప్రయోజనాల తప్ప, ప్రజా సమస్యలపై పోరాడిన చరిత్ర లేదని, డబ్బులతో ప్రజలను తప్పుదోవ పట్టించి ఎన్నికల్లో గెలవాలనే, ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు వాస్తవాన్ని గ్రహించి, ఐదేండ్ల మన భవిష్యత్‌ను నిర్ణయించే ఓటును, ప్రజల మధ్యన ఉంటూ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండిజహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి వరుకుప్పల ముత్యాలు, మండల కమిటీ సభ్యులు యాసరాణి శ్రీను, వేముల లింగస్వామి, ఎండి సిద్దిక్ తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీటిని సరఫరా చేసి దాహార్తిని తీర్చాలి



నవతెలంగాణ-వేములపల్లి

ప్రతిరోజు మిషన్ భగీరథ నీటిని సరఫరా చేసి మండల ప్రజల దాహార్తిని తీర్చాలని వైస్ఎంపీపీ పాదూరి గోవర్ధన శశిధర్‌రెడ్డి కోరారు.ఆదివారం మండలంలోని మొల్కపట్నం గ్రామంలో తాగునీటి సమస్యపై స్థానిక ప్రజలను అడిగి తెలుసకున్నారు.గ్రామాల్లో భూగర్భ జలాలు ఎండిపోవడంతో నీటి సమస్య తీవ్రంగా నెలకొందన్నారు. మిషన్ భగీరథ నీరు వారానికి ఒకటి రెండు సార్లు మాత్రమే గృహాలకు విడుదల చేస్తున్నారన్నారు.విడుదల చేసిన నీరు10 నుండి 15 నిమిషాలు మాత్రమే సరఫరా అవుతుందన్నారు. తాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారన్నారు .అధికారులు ట్యాంకుల ద్వారా ప్రతి ఇంటికి సరఫరా చేయాలని, మిషన్ భగీరథ నీటిని ప్రతిరోజూ అందించాలని కోరారు.

అభ్యర్థుల వ్యక్తిగత ప్రచార పోస్టర్లును విడుదల చేయొద్దు

- ఎస్పి చందనా దీప్తి

నవతెలంగాణ-నల్లగొండటౌన్



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థుల వ్యక్తి గత తప్పుడు ప్రచారాలతో పోస్టర్లను విడుదల చేయొద్దని ఎస్పీ చందనా దీప్తి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థుల తమ ఎన్నికల కరపత్రం లేదా పోస్టర్‌లు అభ్యర్థుల ముఖం పేర్లు,ప్రింటర్, పబ్లిషర్ చిరునామాలు లేనివి ముద్రించడం లేదా ప్రచురించడం వంటివి చేయకూడదన్నారు. ఎవరైనా ఉల్లంఘిస్తే, అధిక్రమిస్తే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం Sec 188,171+ IPC, 127A of the Representation of the people act 1951, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కింద ఇతర చట్టాల కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ఎడమ కాలువకు నీటి విడుదల నిలిపివేత



నవతెలంగాణ-నాగార్జునసాగర్

ఎడమ కాలువ పరిధి జిల్లాలలోని గ్రామాలకు మిషన్‌భగీరథ ద్వారా ప్రజల దాహార్తిని తీర్చేందుకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలోని ఎడమకాల్వ ద్వారా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎన్ఎస్పీ అధికారులు గత 1వ తేదీన సోమవారం నీటిని విడుదల చేశారు. ఎడమ కాలువ పరిధిలోని వివిధ గ్రామాలలోని రిజర్వాయర్, చెరువుల్లో, కుంటలలో నీటిని నిలువ చేసుకొని మిషన్ భగీరథ ద్వారా నీటిని అందించేందుకు నీటినివిడుదల చేసిన అధికారులు వారంరోజులుగా నీటి విడుదల కొనసాగిన ఆదివారం ఉదయం 6గంటలకు ఉన్నత అధికారుల ఆదేశాల ప్రకారం ఎన్నెస్పీ అధికారులు నిలుపుదల చేశారు.

మౌలానా అతిక్కుల్ రహమాన్‌కు స్కూటీ వాహనం బహుకరుణ

నవతెలంగాణ-మిర్యాలగూడ



ముస్లిముల పవిత్ర రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్షలు చేస్తు ప్రతి రోజు ఖురాన్ పఠనం చేసిన మౌలానా అతిక్కుల్ రహమాన్‌కు యువకులు స్కూటీని బహూకరించారు.రూ.1.22 లక్షల విలువ చేసే స్కూటీ వాహనాన్ని రంజాన్ గిఫ్ట్‌గా శబ్బేఖదర్ సందర్భంగా శనివారం రాత్రి కౌన్సిలర్ జావీద్ అందజేశారు.30 రోజుల పాటు దివ్యఖురాన్ చదివి వినిపించినందుకు ఈ బహుమతి అందించినట్లు చెప్పారు.ఆపదలో, పేదరికంలో ఉన్న పేదలను ఆదుకోవడంలో ముస్లింలు ముందులన్నారు.రంజాన్ ఉపవాస దీక్షలు అదే చెప్పుతుందని తెలిపారు. సంపాదనలో కొంత మొత్తం పేదలకు పంచిపెట్టాలన్నారు.ఇమామ్, మౌజాంలను ఆదుకోవలన్నారు.ఈ ఆనవాయితీ అన్ని మజిద్లలో అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జావీద్ మార్కజ్ పాషా ,ఎండి ఇస్మాయిల్, జానీ,అజహార్ సోహేల్, అసద్, ప్యాయజ్, పండు,సాదిక్, సాజిద్ ఖాన్ నవాజ్, షఫీ, ఫేహిం, అకీబ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరేందుకు ముహూర్తం ఫిక్స్..!

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్



బీసీ సామాజిక వర్గం నుండి బలమైన నాయకుడిగా ఎదిగి, గత అసెంబ్లీ ఎన్నికల్లో ఏఐఎఫ్‌బీ నల్లగొండ నియోజకవర్గ ఇన్‌చార్జిగా బాధ్యతలు తీసుకొని గత అసెంబ్లీ ఎన్నికల్లో నల్లగొండ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన పిల్లి రామరాజు యాదవ్ బిజెపిలో చేరేందుకు ముహూర్తం ఫిక్స్అయ్యింది. ఇంతకాలం కాంగ్రెస్‌లో చేరుతారని ప్రచారం జరిగింది. ఇటీవల తన రాజకీయ భవిష్యత్‌పై అనుచరులు, కార్యకర్తలు, అభిమానులతో ఆత్మీయసమ్మేళనం కూడా ఏర్పాటు చేసుకున్న రామరాజు మొదట కాంగ్రెస్‌లో చేరాలని భావించినా తన అనుచరులు బీజేపీలో చేరాలని ఒత్తిడి చేయడంతో పాటుఆ పార్టీ అధిష్టానంతో చర్చలు సఫలం కావడంతో బీజేపీలో చేరేందుకు సిద్ధమైనట్లు తెలిసింది.ఇప్పటికే బీజేపీ పెద్దలతో చర్చలు జరిపిన పిల్లి రామరాజుయాదవ్ చర్చలు సఫలం కావడంతో ఈనెల 9వ తేదీన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సమక్షంలో బీజేపీ తీర్థంపుచ్చుకోనున్నారు.బీజేపీ అధిష్టానం మాత్రం పిల్లి రామరాజుకు రాష్ట్రస్థాయిలో పార్టీలో కీలక పదవి, వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్, నల్లగొండ నియోజకవర్గ ఇన్‌చార్జి బాధ్యతలను అప్పగించనున్నట్టు సమాచారం.

పాఠశాలలో నీటిగంటలు మోగించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

రోజు రోజుకు మామూలు కంటే నాలుగు, ఐదు డిగ్రీల ఉష్ణోగ్రతలు ఎక్కువ నమోదు అవుతున్న తరుణంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలలో రోజుకు నాలుగుసార్లు నీటిగంటలు మోగించేలా చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ విద్యాశాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలంలో శరీరంలో నీటి నిలువలు తగ్గడంతో చాలామంది అస్వస్థత గురిఅయి నిరసించి ఆసుపత్రుల పాలయ్యే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే కేరళ మరియు తమిళనాడు రాష్ట్రాలలో ఈ విధానాన్ని అమలు చేస్తున్నారన్నారు. తప్పనిసరిగా నీటి గంటలు మోగించేలా ప్రభుత్వం మరియు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకొవాలన్నారు.

శివాలయంలో ఘనంగా మాస కల్యాణం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ పట్టణంలోని శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో ఆదివారం మాస కల్యాణ మహోత్సవం ఆలయ పూజారి జిగురు లక్ష్మీనర్సి ంహామూర్తి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ ఉప్పల రమేష్, ధర్మకర్తలు బొప్పన యాదగిరి, రవిచంద్ర, కొండ వెంకన్న, మాజీ చైర్మెన్లు వీరవెల్లి రఘునాథ్, కొండ జానయ్య, వనితా శక్తి సభ్యులు ఉప్పర ప్రమీల, రేపాల పరిమళ, చికాగోల హైమావతి పాల్గొన్నారు.

బుచ్చిరెడ్డికి ఉగాది పురస్కారం



నవతెలంగాణ-చండూరు

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చండూరులో పనిచేస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయుడు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డికి ఉగాది పురస్కారం లభించింది. ఆదివారం రెడ్డిగర్జన సామాజిక సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని బషీర్‌బాగ్‌లోని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రరోడ్లు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్ మల్‌రెడ్డి రాంరెడ్డి చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నారు.ఉపాధ్యాయ వృత్తితో పాటు రచనా రంగంలో చేస్తున్న కృషి గాను ఈ ఉగాది పురస్కారం లభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంకెనపల్లి సుధీర్‌రెడ్డి, నావల్గ సత్యనారాయణరెడ్డి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే రంగారెడ్డి, సంతోష్‌రెడ్డి, సుమతి, శ్రీలక్ష్మి, వసంతరెడ్డి, డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, గర్జన పత్రిక ఎడిటర్ పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పలు శుభకార్యాల్లో ఎమ్మెల్యే సతీమణి వేముల పుష్ప

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప ఆదివారం నకిరేకల్ పట్టణం జరిగిన వివిధ శుభకార్యాలకు హాజరై పలువురిని ఆశీర్వది ంచింది.పట్టణానికి చెందిన మాధగోని ప్రశాంత్ కుమార్తె జన్మదిన వేడుకలలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అదేవిధంగా మోత్కూరు శంకర్ కుమారుడు కుమార్తెల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి హాజరై వారిని ఆశీర్వదించారు. ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

టికెట్ కేటాయింపులో మాదిగలను విస్మరించిన కాంగ్రెస్

- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ ఎంపీ టికెట్ల కేటాయింపులో మాదిగలను కాంగ్రెస్ పూర్తిగా విస్మరించిందని ఎమ్మార్పీఎస్ వ్యస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ఆరోపించారు.ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్‌ను ప్రధాన శత్రువుగా పరిగణించాలని, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి ఆ పార్టీ అభ్యర్థులను ఓడించాలన్నారు.బీసీలు సైతం కాంగ్రెస్‌ను ప్రథమ శత్రువుగా భావించాలని పిలుపునిచ్చారు.తెలంగాణలో మాదిగలు లేనట్లుగా భావించిన కాంగ్రెస్ రిజర్వేషన్ ఉన్న మూడు స్థానాలను సైతం మాలలకు కేటాయించి మాదిగలను మోసం చేసిందన్నారు.మాదిగ పల్లెల్లోకి కాంగ్రెస్ నాయకుల వస్తే అడ్డుకోవాలన్నారు.తన రాజకీయ ఎదుగుదలకు మాదిగలే కారణమన్న సీఎం రేవంత్‌రెడ్డికి ఏమాత్రం మాదిగలపై కృతజ్ఞత భావం లేదన్నారు.కాంగ్రెస్ అగ్రనాయకత్వంలో ఉన్న 'మాలలకు తల ఒగ్గి మాదిగలకు కేటాయించగకుండా సీఎం రేవంత్‌రెడ్డి అన్యాయం చేశారన్నారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మాదిగలను మోసం చేస్తున్నాయని, మూడవసారి ప్రధానిగా నరేంద్రమోడీగా దేశ ప్రధానిగా చేసేందుకు దేశ ప్రజలు ఆకాంక్షిస్తున్నారన్నారు. మాదిగలు సైతం తెలంగాణలో బీజేపీ పార్టీకి మద్దతు ఇవ్వాలన్నారు తెలంగాణలో బీజేపీ ఇప్పటికే రెండు స్థానాలను మాదిగలకు కేటాయించిందని, మాదిగల సంక్షేమమైనా, మాదిగల ప్రాతినిధ్యమైనా బీజేపీతోనే సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో మచ్చ కొండలు తదితరులు పాల్గొన్నారు.





మిర్యాలగూడలో...

నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ అబ్జర్వర్‌గా సలీం



నవతెలంగాణ-మిర్యాలగూడ

నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ అబ్జర్వర్‌గా (లోకసభ) మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఎండి సలీంను నియమిస్తూ ఏఐసీసీ మైనార్టీ శాఖ వైస్‌చైర్మెన్ తెలంగాణ ఇన్‌చార్జి ఫర్హాన్ అజ్మీ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ మేరకు ఉత్తర్వులు ఈనెల 3న జారీ చేశారు. ఈ సందర్భంగా ఎండి సలీం మాట్లాడుతూ నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గపరిధిలోని ముస్లిములను ఐక్యత పరిచి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు.ముస్లిం మైనార్టీలు కాంగ్రెస్‌పక్షాన నిలబడే విధంగా చేసి పార్టీ బలోపేతానికి పాటుపడతానని చెప్పారు.తన నియమకానికి సహకరించిన జిల్లా, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

చిట్యాలలో గంజాయి పట్టివేత

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణంలోని జాతీయ రహదారిపై భువనగిరి ఎక్స్‌రోడ్ వద్ద ఆదివారం ఉదయం మోటార్ బైక్‌పై గంజాయి రవాణ చేస్తున్న ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నట్లు నార్కట్పల్లి సీఐ కె.నాగరాజు పేర్కొన్నారు.సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండలోని పానగల్‌కు చెందిన కొడదల జగదీష్, కొడదల అంజి, చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన రూపని నితిన్ హైదరాబాద్ నుండి గంజాయితో చిట్యాల వైపుకు పల్సర్ బైక్ పై వస్తున్నారు.విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు చిట్యాల పట్టణంలోని భువనగిరి ఎక్స్ రోడ్డు జంక్షన్‌లో జాతీయ రహదారిపై ఆదివారం ఉదయం ఐదు గంటల సమయంలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా బైక్‌పై వెళ్తున్న వీరిని విచారించబోగా తప్పించుకోబోయారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు వారిని పట్టి వేసి విచారించగ వీరి వద్ద గంజాయి లభ్యమయ్యింది.వారిని విచారించగా హైదరాబాద్ నుండి గంజాయిని తెచ్చి చిట్యాలలో యువకులకు అమ్మేందుకుగాను వచ్చినట్లు ఆ యువకులు తెలిపారు.ఈ మెరకు పట్టుబడిన 150 గ్రాముల గంజాయిని, బైకు, మూడు సెల్‌ఫోన్లను సీజ్ చేసి గంజాయి అమ్మకానికి ప్రయత్నించిన ముగ్గురు యువకులపై పోలీసులు కేసు నమోదు చేశారు.ఈ కార్యక్రమంలో చిట్యాల ఎస్సై డి.సైదాబాబు, పోలీసులు పాల్గొన్నారు.



దేవరకొండలో రూ.4.84 లక్షలు పట్టివేత

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండలో వాహనాలు తనిఖీలో ఆదివారం పట్టణంలో రూ.4,84,500 లు పట్టుకున్నట్లు సీఐ ఎం.నరసింహులు తెలిపారు. కొంత మంది ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు తీసుకొని వెళ్లుతుండగా వాహనాల తనిఖీలు భాగంగా దొరికినట్లు తెలిపారు.నాగర్‌కర్నూల్ జిల్లా ఇప్పలపల్లి గ్రామానికి చెందిన రాగి హనుమంతు వద్ద రూ .1,20,500, వనపర్తి జిల్లా పానగల్ గ్రామానికి చెందిన ఎర్గవారం కురుమయ్య వద్ద రూ.1,12,000, నల్లగొండ జిల్లాకేంద్రానికి చెందిన బెజ్జికంటి శంకరయ్య వద్ద రూ.లక్ష 02 వేలు, చందంపేట మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన మూడవత్ బాలు రూ.50 వేలు, మూడు దండ్ల గ్రామానికి చెందిన దామెర శ్రీనయ్య వద్ద రూ.50 వేలు, అచ్చంపేట మండలం అయినవోలు గ్రామానికి చెందిన కోట్లస్వామి వద్ద రూ.50 వేలు, పట్టుకున్నట్లు తెలిపారు.లోకసభ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో ఎన్నికలకోడ్‌కు విరుద్ధంగా అనుమతులకు మించి డబ్బు తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు.పంచనామా నిర్వహించి డబ్బులు స్వాధీనం చేసుకొని సంబంధిత అధికారులకు అప్పగించామన్నారు.

రూ.1.60 లక్షల నగదు పట్టివేత

మిర్యాలగూడ : పట్టణంలోని నందిపహాడ్ క్రాస్‌రోడ్ వద్ద మిర్యాలగూడ టూ టౌన్ సీఐ నాగార్జున పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా వాహనాల తనిఖీలు చేస్తుండగా ఓ వ్యక్తి తీసుకెళ్తున్న రూ.1.60 లక్షల నగదును పట్టుకున్నారు. ఆధారాలు అడుగగా చూపందున అట్టి నగదును సీజ్ చేసి జిల్లా ట్రెజరీ ఆఫీస్‌కు పంపామన్నారు.అదేవిదంగా శుక్రవారం రాత్రి మిర్యాలగూడలోని రాఘవేంద్రనగర్‌లో గల డెలివరీ లిమిటెడ్ కంపెనీ ఆఫీస్‌లోకి అక్రమంగా ప్రవేశించి మేనేజర్‌ను కొట్టి, ఆఫీస్ కౌంటర్‌లో గల లక్ష రూపాయలను దోచుకుని వెళ్లిపోయిన కేసులో అయిదుగురు నిందితులను శుక్రవారం అరెస్ట్ చేసి వారి వద్ద నుండి లక్ష రూపాయలు రికవరీ చేసి జ్యూడిషియల్ రిమాండ్‌కు పంపించగా జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ. స్వర్ణలత 14 రోజులు జ్యూడిషియల్ కస్టడీ విధించిందని తెలిపారు.

సహజసిద్ధ ఆహార పదార్థాలతో వ్యాధులకు దూరం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ప్రకృతిపరమైన సహజసిద్ధమైన ఆహార పదార్థాలు వాడకం జీవనం గడపడం వల్లనే వ్యాధులకు దూరంగా ఉండవచ్చని ప్రముఖ డాక్టర్ శ్రీ హరికృష్ణ అన్నారు.ఆదివారం పట్టణంలోనే సాయిబాబా కల్యాణమండపంలో 'జాతీయ పంచగవ్య వైద్యం' అనే అంశంపై సమావేశం నిర్వహించారు.'ధ్యానం ప్రకృతి వ్యవసాయం సహజసిద్ధమైన జీవనం' అనే అంశంపై ఆయన మాట్లాడారు.రాబోయే రోజుల్లో ప్రతి ఇంటిలో క్యాన్సర్ షుగర్ బిపి థైరాయిడ్ మానసిక వ్యాధులు ప్రతి వ్యక్తిలో సహజంగా ఉంటాయన్నారు.దీనికి కారణం సహజసిద్ధమైన ఆహారం తీసుకోకపోవడం కలుషితమైన పురుగుల మందు వాడకం వల్ల లభించే ఆహారపదార్థాలను తీసుకోవడ రకాలైన రసాయనిక మందులు మనం తినే ఆహారానికి సంబంధించిన వస్తువులలో వాడకం వల్ల ఇటువంటి వ్యాధులు నేడు సంక్రమిస్తున్నాయన్నారు.సహజ వ్యవసాయం అంతరించిపోయి రసాయనాలతో కూడిన వ్యవసాయం చేయడం వల్ల భూమిలో సారం కూడా తగ్గుతుందన్నారు.ఫలితంగా రోగ నిరోధకశక్తిని పెంచే ఆహార పదార్థాల ఉత్పత్తి తగ్గిందన్నారు.గతంలో పశువుల ద్వారా వచ్చిన ఎరువుల వాడకం వల్ల వ్యాధులు తక్కువగా ఉండేవన్నారు.సహజ ఎరువులు పేడ ఆవు మూత్రం ద్వారా పండిన పంటలలో రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందన్నారు మారుతున్న కాలమాన పరిస్థితులలో సహజసిద్ధమైన వ్యవసాయం కనుమరుగైపోయిందన్నారు.కేవలం వ్యాపార దృష్టితో వ్యవసాయండబ్బులు సంపాదించాలని ఆలోచనతో నేటి వ్యవసాయ ముడిపడి ఉందన్నారు,దీంతో వ్యాధుల సంక్రమణ పెరుగుతుందని, వైద్యులకు అంతు బట్టని కొత్త కొత్త వ్యాధులు పుట్టుకొస్తున్నాయన్నారు.చిన్నపిల్లలు కూడా బీపీ షుగర్ హార్ట్ ఎటాక్ వంటి సమస్యలున్నా వ్యాధులు వస్తున్నాయన్నారు.ప్రభుత్వాలు సామాజిక కార్యకర్తలు వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రకృతి సహజమైన పంటలను ప్రోత్సహించాలన్నారు. ఈ నెల 26, 27, 28వ తేదీలలో పెద్దఎత్తున జరిగే కార్యక్రమాల్లో పాల్గొనేవారు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.ఫోన్ నెంబర్లు రామాంజి ఒడ్డి 8328250877 ఓరుగంటి నాగేశ్వరరావు, 9849411777 చంద్రాప్రసాద్, 9866659 677 నెంబర్లకు ఫోన్ చేసి సమావేశంలో పాల్గొనే వారి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రంగాచార్యులు రామాంజిరెడ్డి గోవనం సౌరక్షకులు సామాజిక కార్యకర్త ఓరుగంటి నాగేశ్వర్‌రావు, ప్రకృతి వ్యవసాయం చేసే రైతులు చందా ప్రసాద్,రామినేని లక్ష్మి శ్రీనివాస్,ఆరోగ్య భారతి రాష్ట్ర సభ్యులు డాక్టర్ నోముల వెంకటేశ్వర్లు,మానసిక వైద్యులు దేవులపల్లి సుబ్రహ్మణ్యం, రామకృష్ణ సేవా సమితి సభ్యులు, పీఎస్‌టీ ట్రాన్స్‌పోర్ట్ లక్ష్మారెడ్డి,భాస్కర్,మహేందర్ ,రాము, నర్సింహారావు, వినోద్, రామిశెట్టి రమేష్,శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే సామేలు

నవతెలంగాణ-అర్వపల్లి



కాంగ్రెస్ సీనియర్ నాయకులు నర్సింగ వెంకటేశ్వర్లుగౌడ్ పుట్టినరోజును పురస్కరించుకొని ఆదివారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు పాల్గొని కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాసగౌడ్, కాంగ్రెస్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి గుడిపల్లి మధుకర్‌రెడ్డి, మండల అధ్యక్షులు మోరపాక సత్యం,కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు దాసరి సోమయ్య ,కాంగ్రెస్అధ్యక్షులు నర్సింగ కృష్ణమూర్తి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల నరేష్, సీనియర్ కొప్పుల సత్తిరెడ్డి, గుడిపల్లి సోమిరెడ్డి, ఎల్లాంల కొమురెల్లి,గొల్లబోయిన అక్కులు, జెర్రిపోతుల సోమయ్య, మామిడి సత్యనారాయణ, నిమ్మల యాదయ్య, కుంభం సత్తయ్య పాల్గొన్నారు.

2

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సూర్యాపేట

సోమవారం | ఏప్రిల్ 08. 2024 | www.navatelangana.com

రామచంద్రారెడ్డి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని నారాయణగుడెం గ్రామానికి చెందిన నారాయణ రామచంద్రారెడ్డి ఇటీవల మరణించగా ఆదివారం ఆయన దశదిన కార్యక్రమానికి బీఆర్ఎస్ జిల్లా నాయకులు సంకరమద్ది శ్రవణ్‌రెడ్డి హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు.అంతకుముందు రామచంద్రారెడ్డి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నారాయణ హిమాకర్‌రెడ్డి, రామినేని కృష్ణయ్య, సంకరమద్ది నాగిరెడ్డి, నరేందర్ రెడ్డి, మల్లికార్జున్, రాంరెడ్డి,వెంకట్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దాతృత్వంలో తండ్రి మించిన తనయుడు

- మసీదులో రూ.3 లక్షల వ్యయంతో ఉజుఖానా నిర్మాణం
- ఆసిఫ్‌ను అభినందిస్తున్న ముస్లిములు

నవతెలంగాణ-సూర్యాపేట

ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరు అన్న అనగానే నేనున్నానంటూ ఆపన్న హస్తం అందిస్తున్న ఐదో వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ ఎస్‌కే. భాషామియా ప్రజల మన్ననలు పొందుతున్న విషయం విదితమే.ఆయన లాగానే తనయుడు ఆసిఫ్ తండ్రికి మించిన తనయుడిగా సేవా కార్యక్రమాల్లో ముందుకు దూసుకుపోతున్నడు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని తన తండ్రి ప్రాతినిధ్యం వహిస్తున్న ఐదవ వార్డు దురాజ్‌పల్లిలోని మసీదులో ముస్లిం సోదరుల సౌకర్యార్థం తన నానమ్మ ఎస్‌కె.ఖాజాబీ జ్ఞాపకార్థం రూ. 3 లక్షల వ్యయంతో వుజూఖానా (నమాజ్‌కు ముందు ముస్లిం సోదరులు కాళ్ల చేతులను శుభ్రం చేసుకుని స్థలం) ను తన సొంత డబ్బులతో నిర్మాణం చేశారు.ఆదివారం సాయంత్రం నియోజకవర్గ ముస్లిం మత గురువు అత్తర్ మౌలానా, ఖలీల్ సాబ్‌లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మసీదు అభివృద్ధి కోసం పాటుపడుతున్న భాషా కుటుంబానికి అల్లా అన్నివేళలా అండగా నిలవాలని ఆకాంక్షించారు.రానున్న రోజుల్లో మసీదును మరింత అత్యాధునికంగా అభివృద్ధి చేసేందుకు అల్లా వారికి శక్తిని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత పెద్ద గయాజ్ సాబ్, కౌన్సిలర్ భాషామియా, ఎస్కే సైదామియా, ఎస్‌కే.నాగులు, పఠాన్ నాగులు, పఠాన్ అజ్గర్, పఠాన్ సైది, ఎస్‌కే.యూసుఫ్, ఎస్‌కే.మహమూద్,ఎస్‌కె.షరీఫ్, పఠాన్,ఇమాంసాబ్, ఎస్‌కే.ఖమర్‌పాషా, మజీద్ కమిటీ సభ్యులు తదితరాలు పాల్గొన్నారు.



ఆసిఫ్‌ను అభినందించిన ముస్లిములు

దురాజ్‌పల్లి మసీదులో తన సొంత డబ్బులు రూ. 3 లక్షలతో వుజూఖానా నిర్మించిన ఆసిఫ్‌ను ముస్లిం సోదరులు అభినందించారు. చిన్న వయసులోనే అల్లా పట్ల మక్కువతో మసీదు అభివృద్ధికి తోడ్పాటు అందించడం హర్షనీయమన్నారు.ముమ్ముందు ఆసిఫ్ మసీదు అభివృద్ధితో పాటు ఉన్నతస్థానంలో ఎదగాలని అల్లాను ప్రార్థించారు.



మసీదు నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మునగాల

మండలం జగన్నాథపురంలో మసీద్ నూతన కమిటీని ఎన్నుకున్నారు.గ్రామ కమిటీ నూతన అధ్యక్షులుగా ఎస్‌కె సైదాసాహెబ్ ,ఉపాధ్యక్షులుగా ఎస్‌కె.మీరా, కోశాధికారిగా ఎస్‌కె.ఖాదర్‌తో పాటు మరో 10మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం జగ్నే కిరాత్‌లో ముస్లిం కుటుంబాలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ కె సయ్యద్ జానీ, ఎస్‌కె.జాన్‌సైదా, ఎస్కే లతి మొగల్ సాహెబ్, నాగుల్‌మీరా, నాగుల్‌పాషా,ఎస్‌కె.ఖాశింనబీసాహెబ్, టైలర్ రంజాన్, ఆటో రంజాన్ పాల్గొన్నారు.

జోరుగా ఇసుక అక్రమదందా



నవతెలంగాణ-మోతె

ఇసుక అక్రమతవ్వకాలు జోరుగా సాగుతున్నా..అనుమతులు లేకున్నా వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయల చందంగా సాగుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. మండలపరిధిలోని నర్సింహాపురం, తుమ్మగూడెం, రాయికుంటతండా, రంగాపురంతండా, ఉర్లుగొండ గ్రామాల పొలాల వెంబడి పాలేరు వాగు ఉంది.ఆయా గ్రామాలలో రహస్యంగా ఇసుకడంప్‌లు చేసినా పట్టించుకోవటం లేదని ప్రజలు చెబుతున్నారు.పోలీసులు మాత్రము డబ్బులు ఇచ్చుకో ఇసుక తవ్వుకో అని దందాదారులకు చెబుతూ ట్రాక్టర్లు పట్టుకుని డబ్బులు తీసుకుని వెళ్తున్నారని సమాచారం.పగలనక..రాత్రనక ఏటిలో ఇసుకను తరలించి కుప్పలుగా పోసుకొని విక్రయిస్తున్నట్లు ప్రజలు చెబుతున్నారు.ఈ వ్యాపారం ఖమ్మం జిల్లాకు కోదాడ నియోజకవర్గం, ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం మహబూబాద్ జిల్లా బంగ్లా వరకు ఇసుక వ్యాపారం నడుస్తున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు చెబుతున్నారు.తెల్లవారేసరికి పోలీసులు ఏటి వెంట కనిపిస్తున్నారు కానీ ఇసుకతోలకాలను అదుపులో పెట్టడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.మాజీ సీఎం చంద్రబాబునాయుడు పాలనలో ఖమ్మం జిల్లా,సూర్యాపేట జిల్లా ప్రజల ప్రయాణ సౌలభ్యం కోసం అధిక నిధులతో నిర్మించిన వంతెన సమీపంలోని ఇసుక తవ్వకాలు జరుపుతున్నారని,బిడ్జికి ప్రమాదం పొంచి ఉందని ప్రజలు పేర్కొంటున్నారు.రైతులు తమ తమ పొలాల వరకు పైపులు వేసుకున్నారని ఇసుక తవ్వకాలవలన ధ్వంసం అవుతున్నాయన్న విమర్శలు వినవస్తున్నాయి.ఇప్పటికైనా అధికారులు ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.



విద్యార్థులు అన్ని రంగాల్లోనూ రాణించాలి

- కరస్పాండెంట్ జయ వేణుగోపాల్

నవతెలంగాణ-కోదాడరూరల్

విద్యార్థులు చదువులోనే కాదు అన్ని రంగాలలో రాణించాలని జయ పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ అన్నారు.ఆదివారం పట్టణంలోని జయ పాఠశాలలో ఏర్పాటుచేసిన కాన్వకేషన్ వేడుకలో పాల్గొని మాట్లాడారు.విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని వాటిని సాధించేలా కష్టపడి చదవాలన్నారు.జయ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో మంచి పేరు ప్రఖ్యాతులు తెస్తున్నారని కొనియాడారు. విద్యార్థుల వేషధారణలతో వేసిన సాంస్కృతి కార్యక్రమాలు అందర్నీ అరించాయి.పాఠశాలలో కాన్వకేషన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు జెల్ల పద్మ, బింగిజ్యోతి, ప్రధానోపాధ్యాయులు జయవేణుగోపాల్, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నల్లాకనెక్షన్లకు నేరుగా మోటార్లు పెడితే రూ.10వేల జరిమానా

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని గృహ, వ్యాపార, వాణిజ్య యజమానులు ఎవరైనా మున్సిపాలిటీ నల్లా కనెక్షన్‌లకు నేరుగా మోటార్లు పెట్టి నీటిని పట్టిన యెడల అట్టి ఇంటి నల్లాకనెక్షన్‌ను శాశ్వతంగా తొలగిస్తామని, నల్ల కనెక్షన్లు శాశ్వతంగా తొలగించడంతో పాటు రూ.10వేల జరిమానా విధించబడునని మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి ఆదివారం ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వము 2024-2025 ఆర్థిక సంవత్సరం ఇంటిపన్ను ఏప్రిల్ 30 లోపు చెల్లించిన వారికీ పన్నుపై 5శాతం మినహాయింపు ఇవ్వడం జరుగుతోందని తెలియజేశారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సంబంధిత బిల్ కలెక్టర్లకు గానీ లేదా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో గానీ పన్ను చెల్లించి రశీదు పొందగలరని,ఏప్రిల్ 30 వరకు ప్రతిఆదివారం కూడా కౌంటర్లు తెరిచి ఉంటాయని తెలిపారు.



సీసీరోడ్డుకు పగుళ్లు

- పోసిన 8వ రోజే పగుళ్లు
- నాణ్యతా ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్
- పర్యవేక్షించని అధికారులు
- కాంట్రాక్టర్ పై మండిపడుతున్న గ్రామ ప్రజలు

నవతెలంగాణ-నాగారం

నాగారం మండలంలోని పనిగిరి గ్రామంలో గత నెలలో సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేశారు.సీసీ రోడ్డు పోసిన ఎనిమిదవ రోజే పగుళ్లు వచ్చాయని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సీసీరోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా కంకర సిమెంట్ తక్కువ వాడుతూ ఫౌడర్ ఎక్కువవాడడం, వాటర్‌క్యూరింగ్ చేయలేకపోవడం వల్ల పగుళ్లు వచ్చాయని ఆరోపిస్తున్నారు.అధికారులు స్పందించి నాణ్యతలేని రోడ్డు పోసిన కాంట్రాక్టర్‌పై పర్యవేక్షణ చేయని అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



ప్రశాంతంగా మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని అనంతారంలోని మోడల్ స్కూల్‌లో ఆదివారం ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ వేముల బాలరాజు మాట్లాడుతూ పరీక్షలకు 133 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 113 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపార్టుమెంటల్ అధికారులు అశోక్‌రెడ్డి, సోమసుందర్ పాల్గొన్నారు.



పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-నేరేడుచర్ల

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్లలో 2003-04 నందు 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు.రెండు దశాబ్దాల అనంతరం ఆత్మీయ స్నేహితులను పాఠశాలలో కలిసి నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. నాటి గురువుల్ని ఆప్యాయపూర్వకంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు.నాడు ప్రధానోపాధ్యాయులుగా పోరెడ్డి శ్రీరామరెడ్డి, కొప్పుల రంగారెడ్డి ఉపాధ్యాయులు పిన్నెపురెడ్డి చంద్రారెడ్డి,ఎం.సువర్ణ, చిన్నప్ప, ఎం.శ్రీనివాస్, దశరథ్, సుందర్‌రావు, ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు బట్టు మధులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో 2003-2004 సంవత్సరానికి సంబంధించిన విద్యార్థిని విద్యార్థులు సుదూర ప్రాంతాల నుండి సైతం పాఠశాలకు విచ్చేసి సంతోషంగా సాయంత్రం వరకు గడిపారు.



న్యాయవాది ప్రదీప్తికి సన్మానం

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల పట్టణానికి చెందిన ప్రముఖ మహిళా న్యాయవాది సుంకర ప్రదీప్తిని కాకతీయ కమ్మ సంఘం ఆదివారం ఘనంగా సన్మానించింది. ప్రదీప్తి ఇటీవల హుజూర్‌నగర్ న్యాయవాదుల సంఘం సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని న్యాయవాది ప్రదీప్తి, క్రాంతికుమార్ దంపతులను పట్టు శాలువాలు,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కమ్మ సంఘం ప్రతినిధులు రావులపల్లి ప్రసాద్, నిమ్మగడ్డ సుబ్బారావు,యారవ సురేష్, అల్లు నాగభూషణం, చెరుకూరి తిరుపతమ్మ, నిమ్మగడ్డ అన్నపూర్ణ, వేమూరి నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మండల వైద్యాధికారి స్రవంతి మండల ప్రజలను కోరారు.ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఎండ తీవ్రత నుండి రక్షణ కోసం ఎక్కువగా నీరు, కొబ్బరి నీరు తాగాలని, వేసవిలో కాటన్ దుస్తులు మాత్రమే వాడాలని, రసాయనాలతో తయారైన కూల్‌డ్రింక్స్‌ను తాగొద్దని ఆమె ప్రజలకు సూచించారు.ఎండలో ఎక్కువగా ప్రయాణం చేసిన, ఎండ తీవ్రతలు వ్యవసాయ పనులు చేసిన, ఎండ తీవ్రతకు చెమట రాకుండా ఉన్నప్పుడు పూర్తిగా నీరసంగా, మూర్ఛలాగా నరాలు పని చేయనప్పుడు అత్యవసరంగా వైద్యశాలలో సంప్రదించాలని ఆమె ప్రజలకు సూచించారు. ఉపాధికూలీలు వేసవిలో వడదెబ్బ నుంచి కాపాడుకునేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఓఆర్ఎస్ ద్రావణం తాగాలని ఉపాధిహామీ ప్రదేశంలో నీడ, తాగునీరు, ప్రథమచికిత్స పెట్టెలు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి గ్రామంలో ఆరోగ్య సిబ్బంది వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు.



ఘనంగా సురేష్‌రావు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు జన్మదిన వేడుకలను మండలకేంద్రంతో పాటు మండలపరిధిలోని వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని లింగాల గ్రామంలో ఆ పార్టీ మండల నాయకుడు దొంగరి గోపికృష్ణ, నారాయణగుడెం గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షుడు నారాయణ ప్రవీణ్ రెడ్డి, అనంతారం గ్రామంలో గ్రమశాఖ అధ్యక్షుడు గజ్జల సైదిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ ను కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం బాణాసంచా పేల్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జుకురి గాంధీ, మామిడి చంద్రం, మజ్జిగపు నర్సిరెడ్డి, వెంకటరెడ్డి, చాంద్, వీరభద్రం, రణపంగ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహన్యాసపూర్వక రుద్రాభిషేకం

నవతెలంగాణ-చివ్వెంల

మండలపరిధిలోని ఉండ్రుగొండ గ్రామంలో ప్రకృతిసౌందర్యాల నడుమ గుట్టలలో కొలువైన శ్రీఉండ్రుగొండ లక్ష్మీనర్సింహాస్వామివారి ఆలయ ప్రాంగణంలో కొలువైయున్న శ్రీఉమా మహేశ్వర స్వామివారికి శోభకృత్ నామసంవత్సర ఫాల్గుణమాసశివరాత్రి. సందర్భంగా బ్రహ్మశ్రీ మనోహరశర్మ ఆధ్వర్యంలో ఆదివారం మహన్యాసపూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





అ'పూర్వ' సమ్మేళనం

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని మర్యాల గ్రామ జడ్పీ హైస్కూల్ 2009-10 బ్యాచ్ చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఉత్సాహంగా జరిగింది. చాలా రోజుల తర్వాత పాఠశాల ప్రాంగణానికి చేరుకున్న వారంతా ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం వారి కుటుంబ విశేషాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆనాడు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం భోజనాలు చేసి సందడిగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బిక్షపతి, నరసింహారెడ్డి, గౌస్ మియా, జాంగిర్ అలీ, బిక్షమయ్య, నర్సింగ్ రావు, రవీందర్, రాజు, సత్యనారాయణ, రవి, రవీందర్, రంగారావు, విద్యార్థి విద్యార్థులు, పాల్గొన్నారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



ఓ వ్యక్తి ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆదివారం రాత్రి మండల పరిధిలోని అంకిరెడ్డిగూడెంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన కబీరాజ్ సాహు(32) స్థానికంగా మెకానిక్‌గా పనిచేసుకుంటున్నాడు. కాగా ఆదివారం ఇంట్లో తలుపులు వేసుకొని సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల సమాచారంతో పోలీసులు తలుపును పగలగొట్టి చూసేసరికి ఫ్యాన్‌కు వేలాడుతున్నాడు. మృతదేహాన్ని చౌటుప్పల్ హాస్పిటల్‌కు తరలించి కేసు నమోదు చేశామని ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి తెలిపారు.

ఎర్రజెండాల ప్రాతినిధ్యం పార్లమెంటులో ఉండాలి

- పేదల గొంతు జహంగీర్‌ను పార్లమెంట్‌కు పంపండి
- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-రామన్నపేట



భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు, దేశంలోని పేద ప్రజలకు న్యాయం జరిగేందుకు ఎర్రజెండాల ప్రాతినిధ్యం పార్లమెంటులో ఉండాల్సిన అవసరం ఉందని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆదివారం ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరంతరం ప్రజల పక్షాన నిలిచి పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌ను భువనగిరి ఎంపిగా గెలిపించి, పేదల గొంతును పార్లమెంటుకు పంపాలని ఆయన కోరారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు పోటీలో ఉన్నారని అలాగే సీపీఐ(ఎం) నుండి ఎండి జహంగీర్ పోటీ చేస్తున్నాడని ఆయన తెలిపారు. గత పాలకుల పుణ్యమా అని భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉందని ఆయన ఆరోపించారు. పార్లమెంటులో వామపక్షాల బలం తగ్గడంతో బీజేపీ కార్పొరేట్ శక్తులు గత పది సంవత్సరాల కాలం నుండి ప్రజా వ్యతిరేక బిల్లులను తీసుకువచ్చి పార్లమెంట్లో ఆమోదింప చేసుకుంటున్నారని ఆయన విమర్శించారు. దేశంలో ప్రజాస్వామ్యం అత్యంత ప్రమాదంలో పడిందని, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత భారత ప్రజల పైన ఉందన్నారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలో తెలంగాణ రైతంగ సాయుధ పోరాటం నుండి ఎంతోమంది అమరవీరులు తమ ప్రాణాలను ప్రజల కోసం త్యాగం చేసి పేదలకు 10 లక్షల ఎకరాల భూమి పంచిన చరిత్ర ఎర్రజెండాకు ఉందన్నారు. అంతటి చరిత్ర కలిగిన ఎర్ర జెండాను ఆదరించి ప్రశించే గొంతును పార్లమెంటుకి పంపించి ప్రజా సమస్యల పరిష్కారానికి భువనగిరి పార్లమెంటు అభివృద్ధికి తోడ్పడాలని అందుకు ఎండి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ, సీపీఐ(ఎం) అభ్యర్థి యండి జహంగీర్, రాష్ట్ర కమిటి సభ్యులు పైళ్ళ ఆశయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి, కల్లూరి మల్లేషం, జగదీష్, ఆనగంటి వెంకటేశం, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, ఎంపిపి నాగటి ఉపేందర్, వనం ఉపేందర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అంబటి ఉపేంద్రరవిందర్ రెడ్డి, నీల ఐలయ్య, మీర్ ఖాజాఅలి, బోయిని ఆనంద్, గాదె నరేందర్, బల్గూరి అంజయ్య, అంబటి మల్లారెడ్డి, కందుల హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.



సమానత్వం, సంక్షేమం, అభివృద్ధే మా లక్ష్యం

- సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్
- జోరందుకున్న సీపీఐ(ఎం) ప్రచారం
- కాసులు లేవు.. కార్యకర్తలు ప్రజలే అండ, నామినేషన్ విరాళం

నవతెలంగాణ-భువనగిరి

సమానత్వం, ప్రజా సంక్షేమం, ప్రజాభివృద్ధి, యువతకు ఉపాధి మా లక్ష్యముగా పనిచేస్తున్న సీపీఐ(ఎం)ను ప్రజలు ఆదరిస్తూ భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) నియోజకవర్గం అభ్యర్థిగా ఎండి జహంగీర్‌కు అన్ని వర్గాల ప్రజలు మద్దతు పలుకుతున్నారు. భువనగిరి పార్లమెంటు పరిధిలోని భువనగిరి, ఆలేరు, మునుగోడు, ఇబ్రహీంపట్నం, జనగాం, తుంగతుర్తి, నకిరేకల్ నియోజకవర్గ కార్యకర్తలతో నాయకులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించడంతో వారు ప్రచారంలోకి వచ్చారు. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు సీపీఐ(ఎం)కు బలమైన కేంద్రాలలో ఏ ప్రాంతం వారు ఆ ప్రాంతంలో మొదటగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికలలో కార్యకర్తలు మరింత ఉత్సాహంగా ఉత్సాహంతో స్వచ్ఛందంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. సోషల్ మీడియాలో ప్రచారాన్ని మారు మోగిస్తున్నారు.

హంగు ఆర్భాటాలు.. కాసుల గలగలలు లేవు

సీపీఐ(ఎం) ప్రచారంలో హంగు ఆర్బాట్లు లేవు, కాసుల, గ్లాసులు గలగలలు లేవు. తాము చేసిన ఉద్యమాలు ప్రజలకు జరిగిన మేలు వివరిస్తూ భుజాన ఎర్ర జెండా పట్టుకొని ముందుకు వెళు న్నారు. సీపీఐ(ఎం) గెలిపించాలని కోరుతూ నిర్వహిస్తున్న ప్రచారం అత్యంత నిరాడంబరంగా ఉండటానికి చూసి ప్రజలు ఆదరిస్తున్నారు. సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ ప్రచారానికి వెళ్తే ఉద్యమంలో పనిచేసిన వ్యక్తిగా గుర్తించి తమ కు తోచిన విధంగా డబ్బులు అందజేస్తున్నారు. అభ్యర్థి తన స్వగ్రామమైన రామన్నపేట మునిపంపులకు వెళ్తే ఒక వృద్ధురాలు తనకు వచ్చిన పెన్షన్ డబ్బులు నామినేషన్ ఖర్చులు నిమిత్తం అందజేశారు. పార్టీలకతీతంగా గ్రామ ప్రజలు నామినేషన్ కోసం రూ 25 వేలు మొత్తం మేమే డబ్బులు చెల్లిస్తామని స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయం. జహంగీర్‌కు తిలకం దిద్ది హారతులు ఇస్తూ తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు.

రాష్ట్ర, జిల్లా నాయకులు భువనగిరికి రాక

రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో మాత్రమే సీపీఐ(ఎం) పోటీ చేస్తోంది. తాము పోటీచేసే ప్రాంతంలో సీపీఐ(ఎం) జెండా ఎగరవేయడానికి రాష్ట్ర ఆ పార్టీ కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో పాటు కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, ఎస్ వీరయ్య, బి వెంకట్, జాన్‌వెస్లీలు నాయకులకు కార్యకర్తలకు మార్గ నిర్దేశాలు అందజేస్తున్నారు. స్వయంగా వారు సీపీఐ(ఎం) అభ్యర్థి యొక్క ప్రచారంలో పాల్గొంటున్నారు. ఒక్కొక్క నియోజకవర్గానికి ఒక్కొక్క రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఇన్చార్జిలుగా నియమించుకుంటూ ముందుకు వెళ్తున్నారు. మండలాలలో, గ్రామాలలో సీపీఐ(ఎం) శాఖ సమావేశాలు నిర్వహించి ఇన్చార్జిలను నియమిం చుకుంటున్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జిగా కేంద్ర కమిటీ సభ్యులు చెరుకుపల్లి సీతారాములు తన వయసును లెక్కచేయకుండా మండుటెండల్లో తిరుగుతూ కార్యకర్తలను ఉత్తేజపరుస్తున్నారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో సీపీఐ(ఎం) అంటే తెలియని వారు లేరు. పార్టీ సభ్యులతోపాటు కార్మిక సంఘం త పాటు ప్రజాసంఘాల సభ్యులు, ఆయా వర్గాల్లో పని చేసే సంఘటిత అసంఘటిత ఉద్యోగ ఉపాధి కార్మికులు ఓటు వేసే విధంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. తమకు బలంగా ఉన్న వృత్తి సంఘాలలో సుత్తి నక్షత్రం పై ఈసారి ఓటు వేయాలని మొహమాటం లేకుండా నిర్దిష్టంగా తెలుపుతున్నారు. 19 నామినేషన్ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి ఎండి జహంగీర్ ఈనెల 19న సీపీఐ(ఎం) అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్నారు. నామినేషన్ సందర్భంగా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించనున్నారు రోడ్ షోలు ఏర్పాటు చేయనున్నారు సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ కార్యదర్శి సీతారాం ఏచూరి, కేంద్ర కమిటీ మహిళా నాయకురాలు బృందాకరత్‌లు రానున్నారు.



భీమ్‌యాత్రను విజయవంతం చేద్దాం

- మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలో ఈ నెల 14న నిర్వహించనున్న భీమ్ యాత్రను విజయవంతం చెయ్యాలని మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం స్థానిక శివనగర్ 19వ వార్డు, సంజీవనగర్, హనుమాన్‌వాడ 6వవార్డు కాలనీలలో మహనీయుల జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 14వ తేదీ వరకు అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగే మహనీయుల జయంతి కార్యక్రమలను విజయవంతం చేసి ప్రతి ఒక్కరూ అంబేద్కర్ జీవిత చరిత్ర తెలుసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరి ఇంట్లో భారత రాజ్యాంగం పుస్తకం ఉండాలి చదవాలని కోరారు. కేంద్రంలో రాజ్యాంగాన్ని మార్చాలని ఒకపక్క ప్రయత్నం, అందులో భాగంగా ప్రభుత్వ వ్యవస్థలు నిర్వీర్యం చేస్తూ ప్రయివేటు రంగాన్ని ప్రోత్సహిస్తున్నాయన్నారు. ఐక్యమత్యంతో ముందుకు పోయి రాజ్యాంగాన్ని పరిరక్షణ చేసుకోవాల్సిన బాధ్యత యువత మీద ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో సిరిపంగ శివలింగం, ఇటుకల దేవేందర్, డాకూరి ప్రకాష్, అందె నరేష్, బర్రె నరేష్, నాగారం శంకర్, కుతది సురేష్, బుగ్గ రమేష్,ఎద్ల వెంకటేష్, చిటకొండూర్ సాయిలు, యాకరి శ్రీశైలం, కానుకుంట్ల రాము పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మద్దతు

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి మెనీఫెస్టోలో పెట్టిన కాంగ్రెస్ పార్టీకి ఉద్యమకారుల ఫోరం మద్దతిస్తుందని భువనగిరి నియోజకవర్గం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షులు స్వరూపంగా గణేష్ తెలిపారు. ఉద్యమకారులకు జార్ఖండ్ రాష్ట్రంలో పెన్షన్ ఇస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 250 గజాల ప్లాట్‌తో పాటు రూ.25 వేల పెన్షన్ అందించాలని కోరారు.

జనార్దన్ ఆశయాలు యువతకు ఆదర్శం

నవతెలంగాణ-భువనగిరి

ఏదీ గుడ్డిగా నమ్మకుండా దాన్ని అధ్యయనం చేసి తెలుసుకొని ఆచరించాలనే మూర్తిగారి జనార్ధన్ ఆలోచన నేటి యువతకు ఆదర్శమని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ అన్నారు. ఆదివారం స్థానిక రెడ్డివాడలో జరిగిన మూర్తిగారి జనార్ధన్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొడారి వెంకటేష్ మాట్లాడుతూ జనార్ధన్ అనేక సంస్థలకు చెందిన పుస్తకాలను, సాహిత్యాన్ని అధ్యయనం చేసి అందులోని విజ్ఞానాన్ని, హేతువాద దృక్పథం మరియు మానవత్వాన్ని కవితలుగా, శీర్షికలుగా, వ్యాసాలుగా వ్రాసి పత్రికలకు పంపిచేవారని ఆయన అన్నారు. జనార్ధన్ తన జీవితాంతం వందలాది పుస్తకాలు అధ్యయనం చేసారని ఆయన గుర్తుచేశారు. మూర్తిగారి జనార్ధన్ ఆశయాలు చాలా గొప్పవని, వాటిని నేటి తరం తప్పక ఆచరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు శ్రీనివాసాచార్యులు, జిట్టా భాస్కర్ రెడ్డి, షేక్ హమీద్ పాషా, బోగ మల్లేష్ మూర్తి గారి జనార్ధన్ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న క్యామా మల్లేశ్



నవతెలంగాణ-భువనగిరి

రంజాన్ పండుగ పురస్కరించుకొని ముస్లిం సోదరులకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం భువనగిరిలో ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సమానత్వం లౌకికవాదంతో ముందుకు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

జ్యోతిరావుపూలే జయంతి కరపత్రం విడుదల

నవతెలంగాణ-భువనగిరి

మహాత్మ జ్యోతిరావు పూలే 198 జయంతిని విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాన్ని మున్సిపల్ వైస్ చైర్మెన్ మాయ దశరథ జ్యోతిరావు పూలే చౌరస్తాలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి ప్రతినిధులు మాటూరి అశోక్ డి ఎల్ ఎన్ గౌడ్ కొత్త బాలరాజ్, ఏశాల అశోక్, మెరుగు మధు, కొత్త నరసింహస్వామి, దేవరకొండ నరసింహ చారి, రత్నపురం బలరాం, బీస్కుంట్ల సత్యనారాయణ, పిట్టల బాలరాజ్, కుర శివ, రత్నపురం శ్రీశైలం, మచ్చ నరసింహ గౌడ పాల్గొన్నారు.

మనువాద బీజేపీని ఓడించండి

- ప్రజల పక్షాన పోరాడే యండి.జహంగీర్ గెలిపించండి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తీగల సాగర్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటుపరం చేస్తూ, ప్రజలపై భారాలు మోపుతూ, దేశ సమైక్యత సమగ్రతను దెబ్బ తీస్తూ భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలని చూస్తున్నా బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని, భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో సీపీఐ(ఎం) అభ్యర్థి యండి. జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తీగలసాగర్ అన్నారు. ఆలేర్ పట్టణంలో ఆదివారం ఆర్యవైశ్య భవనంలో సీపీఐ(ఎం) పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ గెలుపు కోరుతూ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థలు ఉంటే దేశము ఐక్యంగా ముందుకు పోతుందని, ప్రజల మధ్యన ఐక్యత పెరుగుతుందని చెప్పారు. ఈ ఐక్యతను దెబ్బతీయడానికి మోడీ బిజెపి ప్రభుత్వం మొత్తం ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కార్పోరేట్ శక్తులకు కారు చౌకగా అమ్ముతున్నారని అన్నారు. ప్రభుత్వ రంగం కాపాడాలంటే దేశంలో బిజెపిని ఓడించాలని తెలియజేశారు. బీజేపీ అధికారం చేపట్టిన పది సంవత్సరాల కాలంలో దళితులు, గిరిజనులు, మహిళలు అనేక దాడులకు గురవుతున్నారని, వారిపైన హత్యలు అత్యాచారాలు పెరిగాయని ఆవేదన వెలిబుచ్చారు. బిజెపి అనుసరిస్తున్న నూతన ఆర్థిక విధానాల ఫలితంగా విపరీతమైన ధరలు పెరిగి ,నిత్యవసర ధరలు సామాన్య ప్రజలు కొని తినే పరిస్థితిలో లేరని పేర్కొన్నారు. సీపీఐ(ఎం) పార్టీగా అనేక ఉద్యమాలు యాదాద్రి భువనగిరి జిల్లా అభివృద్ధితో పాటు నియోజకవర్గ అభివృద్ధి కోసం అనేక పోరాటాలు చేశామని, సాగు తాగునీరు విద్య వైద్యము ఉపాధి పొల్యూషన్ మూసీ జల కాలుష్యం నివారించాలని పాదయాత్రలు ధర్నాలు పికటింగులు అనేక ఉద్యమాలు కొనసాగించి ప్రజల పక్షాన నిలబడి నేటికీ ఉద్యమాలకు కొనసాగిస్తున్నామని తెలియజేశారు. ఈ నియోజకవర్గం పై సమగ్ర అవగాహనతో ఉన్నామని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే పార్లమెంటులో ప్రశ్నించాలంటే ప్రజల పక్షాన నిలబడాలంటే బోనగిరి పార్లమెంటు నియోజకవర్గం లోని అన్ని వర్గాల ప్రజలు సిపిఐ ఎం అభ్యర్థి యండి.జహజంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన ఓట్లు వేసి గెలిపించాలని అన్నారు. ఈ సమావేశం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యులు స్కైలాబ్ బాబు ,రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మంగ నరసింహులు, సిపిఎం ఆలేరు పట్టణ కార్యదర్శి ఎం ఏ ఇక్బాల్, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చెన్న రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పోరాడే వారినే చట్టసభలకు పంపాలి



- ఇంటింటి ప్రచారంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దొనూరు నర్సిరెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ప్రతినిత్యం ప్రజల పక్షాన పోరాడే నాయకులను చట్టసభలకు పంపించాలని సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి కోరారు. భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం మండలంలోని అల్లందేవి చెరువు గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో నర్సిరెడ్డి మాట్లాడారు. ప్రజల సమస్యలపై గత 35 సంవత్సరాలుగా నిరంతర ఉద్యమాలు నడుపుతున్న నిస్వార్థ ప్రజా సేవకుడు ఎండి.జహంగీర్ సుత్తీ కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు రోజుకొక పార్టీ మార్చి డబ్బు బలంతో నోటికి ఓటు కొన వచ్చనే ఆలోచన ఉన్నవారన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈడి, సిబిఐ, సిఐడి, కోర్టులను తన అదుపులో పెట్టుకొని ప్రతిపక్షాలు, గిట్టని వారిని జైలులో నింపుతూ ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తుందన్నారు. ఎలక్ట్రోలర్ బాండ్స్ పేరుతో కోటానుకోట్ల రూపాయలు పెట్టుబడిదారుల దగ్గర నుండి సేకరించిన మోడీ అసలైన దోషీ అన్నారు. ఈడి మోడీని విచారణ చేయాలన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వము ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ అమలు చేయలేదన్నారు. రైతులకు రుణమాఫీ, రైతుబంధు అందలేదన్నారు. జహంగీర్‌ను నిరంతరం ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడతారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు జనిగల నరసింహ, గ్రామశాఖ కార్యదర్శి గంగాదేవి బిక్షపతి, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు గుండు శివయ్య, సురివి రామాంజనేయ, జనగల యాదయ్య, గ్రామపంచాయతీ మాజి వార్డ్ మెంబర్ గుండు జయమ్మ, గుండు జంగయ్య, సుర్వి శంకరయ్య, పగిళ్ల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలను ఓడించండి

- సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించండి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



కాంగ్రెసు బిఆర్ఎస్ బిజెపిలను ఓడించి, సీపీఐ(ఎం)ను గెలిపించాలి అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు అన్నారు. యాదగిరిగుట్ట మండలం మైలారిగూడెం ఆదివారం, భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ గెలుపును కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలపై భారాలు మోపుతూ దేశ సమైక్యత, సమగ్రతను దెబ్బతీస్తు, భారత రాజ్యాగానికి తూట్లు పొడుస్తున్న బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి ఎండి జాంగిర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యుడు మంగ నరసింహులు కోరారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థలను బిజెపి ప్రభుత్వం కార్పొరేటర్ శక్తులకు అప్పచెప్పుతుందని అన్నారు. దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం అవినీతిని చట్టబద్ధత చేసిందని అన్నారు. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ అభ్యర్థుల కంటే ప్రజల సమస్యలు తెలిసిన ప్రజా ఉద్యమ నాయకుడు ఎండి జాంగిర్ ను గెలిపించాలని కోరారు. బోనగిరి పార్లమెంటు నియోజకవర్గం పై సమగ్ర అవగాహనతో ఉన్న సిపిఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల కార్యదర్శి బబ్బురి పోశెట్టి, పట్టణ కార్యదర్శి నూకల భాస్కర్ రెడ్డి, నాయకులు నల్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-బీబీనగర్

మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు గోలి పింగళ్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు ఐదు వందల మంది ఆదివారం మండల కేంద్రం లోని పిఆర్‌జి గార్డెన్‌లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ చేరినారని అన్నారు. గత ప్రభుత్వం అనేక మోసాలకు, అక్రమాలకు పాల్పడిందని అన్నారు. ఇందుకు నిదర్శనం రాష్ట్రంలో సంచలనం రేపుతున్న ఫోన్ టాపింగ్ కేసే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా నాయకులు ఫోటోళ్ళ శ్యామ్ గౌడ్, ఎంపీటీసీలు పంజల రామాంజనేయులు గౌడ్,గోళి నరేందర్ రెడ్డి, టంటం భార్గవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు పంజల పెంటయ్య గౌడ్, బీబీనగర్ మాజీ సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కూరెళ్లను సత్కరించిన భోగ హరినాథ్



నవతెలంగాణ-రాజపేట

ప్రముఖ సాహితివేత్త, ఆచార్య కూరెళ్ళ గ్రంథాలయం చైర్మన్ రచయిత భోగ హరినాథ్ ఆదివారం డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య కు పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా కలుసుకొని భోగ హరినాథ్ సత్కారం చేసి సంతోషం వ్యక్తం చేశారు.

నిప్పులు కక్కుతూ అస్తమిస్తున్న సూర్యుడు



నవతెలంగాణ-రామన్నపేట

మార్చి చివరి వారం నుండి మొదలైన సూర్యుని ఉష్ణతాపం రోజురోజుకు తన ప్రతాపాన్ని చూపిస్తూ ఉగ్రరూపం దాలుస్తున్నాడు. ఏప్రిల్ నెల అయిపోనే లేదు. మేనెలను తలుచుకుంటే ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఇప్పటికే మండలంలో ఆదివారం వరకు 44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. ఆదివారం సాయంత్రం పడమర దిక్కున సూర్యుడు అస్తమిస్తూ మేఘాల చాటునుండి నిప్పులు కక్కుతూ తన ప్రతాపాన్ని చూపిస్తూ తిరిగి రేపు వస్తా అని హెచ్చరిస్తూ అస్తమిస్తున్నట్టు కనిపించింది.

పద్మశాలి నిత్యాన్నదాన సత్రం ధర్మకర్తకు సన్మానం

నవతెలంగాణ-రాజపేట



మండలంలోని రఘునాథపురం యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం అఖిలభారత పద్మశాలి నిత్య అన్నదాన సత్రము నూతన ధర్మకర్తగా యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ వైస్ చైర్మన్ శ్రీరాచకొండస్వామి నీ నూతన ధర్మకర్తగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భంగా వారిని ఆదివారం వారి స్వగృహం వద్ద వారిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సత్కరించి చేనేత శాలువాతో ఘనంగా సన్మానించిన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి యువజన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సామల భాస్కర్, రఘునాథపురం తాజా మాజీ సర్పంచ్ పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గాడిపల్లి శ్రవణ్ కుమార్, రఘునాధపురం శ్రీ రఘునాథ మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షులు భోగ వెంకటయ్య ,జిల్లా పద్మశాలి సంఘం కార్యదర్శి చిన్న గౌరాయపల్లి తాజా మాజీ ఉపసర్పంచ్ గంజి పాండురంగం మరియు పద్మశాలి కుల బాంధవులు తదితరులు ఘనంగా చేనేత శాలువాతో సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.

నూతన పంచాంగం ఆవిష్కరణ

నవతెలంగాణ-భువనగిరి

నూతన పంచాంగం పుస్తకాన్ని బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ అధ్యక్షులు కప్పగంతుల నాగరాజు శర్మ ఆధ్వర్యంలో ఆదివారం భువనగిరిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల తొమ్మిదవ తేదీ మంగళవారం రోజు ఉగాది పండుగ నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర నాయకులు చందుపట్ల విశ్వేశ్వరరావు గారు, ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు సభా అధ్యక్షత వహించారు. ఆకవర రమేష్ భువనగిరి పట్టణ పురోహితులు మణిశర్మ రామగిరి కోటేశ్వర శర్మ బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు సూర్యనారాయణ మూర్తి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాటపై తూటా గద్దర్ కార్యక్రమంలో పాల్గొన్న సిద్ధులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



పాటా పై తూటా గద్దర్ కార్యక్రమంలో శనివారం రాత్రి హైదరాబాదులో గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన బావ ప్రకటన, పాలకుల అణిచివేత,గాయపడ్డ పాట అనే అంశంపై జరిగిన మహాసభకు ప్రొఫెసర్ కంచ ఐలయ్యతో కలిసి మండలంలోని కొలను పాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం సిద్ధులు పాల్గొన్నారు. గద్దర్ కు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు రచయితలు, గాయకులు, రాజకీయ, ప్రజాసంఘాల ప్రముఖులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణం పట్ల గ్రామస్తుల హర్షం

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని కుర్రారం గ్రామంలో రావి కొండల్ రెడ్డి బ్రదర్స్ తండ్రి రంగారెడ్డి జ్ఞాపకార్థం గ్రామపంచాయతీ బొడ్రాయి వద్ద సీసీ రోడ్డు నిర్మాణం ఆదివారం చేపట్టడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బూరు రమేష్ మాట్లాడుతూ రావి కొండల్ రెడ్డి బ్రదర్స్ అయిన తండ్రి రంగారెడ్డి కుర్రారం గ్రామ పంచాయతీకి దుర్గమ్మ గుడి నిర్మాణం కు స్థలమును ఇచ్చారన్నారు. పాండవుల బసవయ్య మాట్లాడుతూ రావి కొండల్ రెడ్డి బ్రదర్స్ ను అడగగానే ముందుకు వచ్చి మానవతా దృక్పథంతో సిసి రోడ్డు నిర్మాణము కొరకు సుమారు రూ.1,00,000 ఖర్చు పెట్టి నిర్మాణ పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బూరుగు రమేష్, పాండవుల బసవయ్య, మాజీ ఉపసర్పంచ్ ఎర్రగుంట సునీల్, సింగల్ ఎండ డైరెక్టర్ కత్తుల అంజిరెడ్డి, నంద ఐలయ్య, రాపోలు మోహన్ రెడ్డి, రావుల బాలయ్య, మాజీ సర్పంచ్ చంద్రయ్య పాండవుల ప్రభాకర్, రాపోలు మల్లారెడ్డి తరిగొప్పుల యాదగిరి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బాధను పంచుకునే వాడే నాయకుడు.. దోచుకునే వాడు కాదు

- రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- గ్రామానికి 200 ఇండ్ల నిర్మాణాన్ని ఏర్పాటు చేస్తా

నవతెలంగాణ-అర్వపల్లి



ప్రజల బాధను పట్టించుకునే వాడు నాయకుడని, ప్రజలను దోచుకునే వాడు కాదని రాష్ట్రరోడ్లు భవనాలు,సినిమాటోఫోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.దీనికి నిదర్శనం తుంగతుర్తి నియోజకవర్గంలో రెడ్డిగూడెం గ్రామంలో జరిగిన సంఘటనని అన్నారు.ఆదివారం ఆయన మండలంలోని అడివెంల ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆయన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు .అంతకుముందు కాంగ్రెస్ కార్యకర్తలు కడపర్తి నుంచి అడివెంల వరకు భారీ బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు.తుంగతుర్తి నియోజకవర్గం ప్రతి గ్రామాన్ని డబల్ బెడ్రూంలుగాను, సీసీరోడ్డుగా ఈ రెండు సంవత్సరాల్లోనే పూర్తి చేస్తానన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రూ.52కోట్లు రోడ్ల నిర్మాణానికి మంజూరు చేయించిందన్నారు.ఎన్నికల కోడ్ అనంతరం రూ.150 కోట్లతో అన్ని రకాల రోడ్లను నిర్మాణం చేస్తామన్నారు.విద్యారంగానికి మరో ప్రభుత్వం నిధులను కేటాయించి సంస్కరిస్తుందన్నారు.ఒక్క అడివెంల 200 ఇండ్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. గ్రామంలోనే రోడ్డు,సీసీరోడ్డు నిర్మాణపనులను, డ్రయినేజీ పనులను చేయిస్తానని, అందుకు గ్రామ ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించి తీరాలన్నారు. ప్రజల బాధలు తీరాలన్నా.. ప్రజా సమస్యలు పరిష్కారం కావాలన్నా ఎల్లవేళలా మీ వెంటే ఉంటానని ,కాంగ్రెస్‌కు ఓటేసి కేంద్రంలో బీజేపీని గద్దె నుంచి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు,బీరవోలు సోమిరెడ్డి, జిల్లాఅధ్యక్షులు చెవిటివెంకన్నయాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు ధరూరి యోగానందచార్యులు, నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షులు మేరపాక సత్యం, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేర్పుల రమేష్,మండల యూవజన కాంగ్రెస్‌అధ్యక్షులు శిగ నసీర్‌గౌడ్ పాల్గొన్నారు.



ప్రశ్నించే గొంతుక ఎండీ జహంగీర్‌ను గెలిపించండి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

రానున్న పార్లమంట్ ఎన్నికల్లో ప్రజాసమస్యలపై నిరంతరం పోరాడే, ప్రశ్నించే గొంతుక, ప్రజా ఉద్యమ నాయకుడు సీపీఐ(ఎం) భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పగిళ్ళ లింగారెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు కోరారు. శనివారం రాత్రి జరిగిన సీపీఐ(ఎం) బీమనపల్లీ గ్రామ శాఖ సమావేశం గూని మహేష్ అధ్యక్షతన నిర్వహించగా సమావేశానికి హాజరై మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజల మధ్యన కులాల పేరుతో మతాల పేరుతో చిచ్చు పెట్టి. మనువాద సిద్ధాంతాలను అమలు చేస్తుంది. రానున్న ఎన్నికలలో తిరిగి గద్దెను ఎక్కడం కోసం మతాల మధ్య కులాల మధ్యన గొడవలు జరిగినట్టు సినిమాలు చిత్రీకరించి దేశంలో గొడవలు సృష్టించి హిందూ వాదం పేరుతో ప్రజల దృష్టి మళ్లించి మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలు ను కార్పొరేట్ కంపెనీలు కారు చౌకగా దారాదత్తం చేస్తు. పది సంత్సరాలనుండి పజలను మోసం చేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించడానికి ప్రతీ పార్టీ సభ్యుడు కృషి చేయాలని. భోవనగిరి పార్లమెంట్ అభ్యర్థి కామ్రేడ్ జహంగీర్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు మండల కమిటీ సభ్యులు కల్కురి బిక్షపతి, నాయకులు మాజీ ఎంపీటీసీ బూరుగు బిక్షపతి, గూని మల్లేష్, గుని బిక్షపతి, బూరుగు నరసింహ, చెరుకు చంద్రయ్య, గూని వంశీ తదితరులు పాల్గొన్నారు.



ఆలేరుటౌన్:సాధారణ నిరుపేద కుటుంబం నుంచి వచ్చి గత 35 ఏండ్లుగా ప్రజల మధ్యలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తూ ప్రజా ఉద్యమ చరిత్ర కలిగిన భువనగిరి సీపీఐ(ఎం) పార్లమెంటు అభ్యర్థి జహంగీర్ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలుపు తథ్యమని సీపీఐ(ఎం) ఆలేరు మండల కార్యదర్శి వర్గ సభ్యులు పిక్క గణేష్ అన్నారు. ఆలేరు పట్టణంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుండి శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి, టిఆర్ఎస్ క్యమ మల్లేశం, భువనగిరి పార్లమెంట్ పరిధిలో గుర్తు పార్టీ పరిస్థితి లేదన్నారు. బీఆర్ఎస్ నుండి బిజెపిలో చేరిన బూరనర్సయ్యతో పాటూ ఇతర అభ్యర్థులందరూ, డబ్బులు సంపాదించుకు నేందుకు పార్టీలు మారడంతో పాటు వారి ఆస్తులు కాపాడుకునేందుకు మాత్రమే ఎన్నికల పోటీకి వచ్చారని ఆరోపించారు. భువనగిరి సీపీఐ(ఎం) పార్లమెంటు అభ్యర్థి ఎండి జహంగీర్ మాట్లాడుతూ బిఆర్ఎస్‌లో అనేక పదవులు పొందిన బిజెపిలో చేరి ఆస్తులు కాపాడుకోవడానికి భూర నర్సయ్య మళ్లీ పోటీ చేస్తున్నారని చెప్పారు. సీపీఐ(ఎం) ఉద్యమ ఫలితంగానే ఆలేరు గొలనుకొండలో, మాటూరులో ప్రభుత్వంతో భూ పంపిణీ చేపట్టామని, పిట్టలగూడెంలో ప్రజా సమస్యల పరిష్కారంకు కృషి చేసినమాన్నారు. కట్కూరి సుశీల దేవి రాఘవరెడ్డి, ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి, 1992 నుండి ఓల్డ్ పార్టీ ఓల్డ్ టైమర్ గా పనిచేస్తున్నానని, ఏనాడు పదవుల కోసం పాకులాడలేదని, నిత్యం ఉద్యమమే ప్రయాణం అని విధానాలు కలిగిన వ్యక్తులను చూడండని అమూల్యమైన ఓటు వేసి గెలిపించిందని ఎండి జహంగీర్ కోరారు.

భువనగిరి:సీపీఐ(ఎం) సుత్తి కొడవలి నక్షత్రంపై ఓటు వేసి భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీరును గెలిపించాలని ఆ పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు విజ్ఞప్తి చేశారు. ఆదివారం భువనగిరి మండలం నమాజ్ పల్లి గ్రామంలో గ్రామ శాఖ సమావేశం నిర్వహించారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మండల కార్యదర్శి దయ్యాల నరసింహ, గ్రామ శాఖ కార్యదర్శి ఎల్లంల వెంకటేశం, మండల కమిటీ సభ్యులు జిట్టా అంజిరెడ్డి, దానయ్య, వికలాంగుల సంఘం అధ్యక్షులు ప్రకాష్ కృష్ణ పాల్గొన్నారు.

దొంగతనాల నివారణకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు

- ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యత ఎంతో ముఖ్యం
- అనుమానిత వ్యక్తుల కదలికలపై పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలి
- ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ-నల్లగొండటౌన్



జిల్లాలో దొంగతనాల నివారణ కొరకు పోలీస్ యంత్రాంగం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అన్ని ప్రాంతాలలో నిఘా పెట్టి నియంత్రణ చర్యలు చేపట్టామని, జిల్లా ప్రజలు కూడా ఈ విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ చందనాదీప్తి ఆదివారం తెలిపారు.ఎండాకాలం సమీపిస్తున్న తరుణంలో పాఠశాలలకు సెలవులు ఉంటుండటంలో గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే ప్రజలు దొంగతనాలు జరగకుండా పలుజాగ్రత్తలు పాటించాలని అన్నారు. మీ ఇంటి పరిసరాల్లో, కాలనీల్లో,షాపులలో సీసీటీవీ కెమెరాలు అమర్చు కోవడం చాలా ముఖ్యమని, ఏదైనా సంఘటన జరిగిన వెంటనే సంబంధిత వ్యక్తుల కదలికపై తగు చర్యలు తీసుకునుటకు వీటి ప్రాముఖ్యత చాలా అవసరం ఉంటుందన్నారు.ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాల్లో కాలనీల్లో,షాపులలో,ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. JRMS (జైల్ రీలిజింగ్ మానిటరీ సిస్టమ్) ద్వారా జైలు నుండి విడుదల అయిన నిందితుల కదలికలపై నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు.దొంగతనాల నియంత్రణ జిల్లా ప్రజలు ఈ దిగువ తెలియజేసిన నిబంధనలు తూ.చ తప్పక పాటించాలన్నారు.మీ విలువైన వస్తువులు బంగారం మరియు నగదు బ్యాంక్ లాకర్ లో బద్రపరచండి.మీ యొక్క ఇంటి డోర్ కి సెంట్రల్ లాకింగ్ వాడాలన్నారు.సుదూర ప్రాంతాలకు వెళ్లే పట్టణ ,గామంలోని ప్రజలు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు ముందుగానే తెలియజేస్తే అక్కడ పోలీస్ వారు నిఘా ఏర్పాటు చేయొచ్చన్నారు.మీ యొక్క ఇంటికి,షాపులు, కాలనీలు,పరిసరాలు,షాపింగ్ మాల్స్ హై క్యాలిటి కెమెరాలు మరియు రాత్రి వేళల్లో కనిపించే విధంగా (నైట్ విజన్) కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పనిచేయని సీసీటీవీ కెమెరాలను పునరుద్ధించుకోవాలని, వాటికి సుమారు ఒక నెల పాటు రికార్డ్ ఉండే అయ్యే విధంగా డివిఆర్ లు ఏర్పాటు చేసుకోవాలన్నారు.మీకు ఎవరిపైన అనుమానం ఉన్న,అపరిచిత వ్యక్తులు సమాచారం తెలిసిన సంబంధిత పోలీస్ వారికి వెంటనే తెలియచేయాలి. నేరస్థులు దొంగతనం చేయుటకు ఉపయోగించే వస్తువులు అనగా ఇనుప రాడ్లు,స్క్రూ డ్రైవర్ లాంటి ఇతర పరికరాలను దొంగలకు కనపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మీ యొక్క నివాస స్థలాలు కాలనీలకు దూరంగా ఉన్నట్లయితే తప్పని సరిగా సీసీటివి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి మరియు పగలు వేళలో కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీస్ వారికి వెంటనే సమాచారం ఇవ్వాలి. మీ ఇంటి నుండి ఎక్కువ రోజులు దూరంగా ఉండాల్సి వస్తే మి ఇంటి సమాచారాన్ని ఇరుగు పొరుగు వారి నుండి తెలుసుకోవాలన్నారు. మీ ఇంటి వద్ద వృద్ధులు,మహిళలు,పిల్లల ఉన్న సమయంలో “లిఅపరిచితులులి” వచ్చి చెప్పే సమాచారం నమ్మకండి.మీ కాలనీల వాసులు “ గస్తీ” తిరగడానికి కనీసం 25-40 సంవత్సరాల లోపు తెలివైన, నమ్మకమైన వ్యక్తులను మాత్రమే సెక్యూరిటీ ఏర్పాటు చేసుకోవాలన్నారు.ఎప్పటికప్పుడు పోలీస్ వారికి అనుమానితుల మీద,దొంగతనాలపై సమాచారం అందించి పోలీస్ వారికి సహకరించాలని కోరారు.మీ సమీప పోలీస్‌స్టేషన్ల సేవలను, డయల్ 100ను సద్వినియోగం చేసుకొని దొంగతనాలు నివారణకు సహకరించాలన్నారు.

‘ఆర్టీఐ వజ్రాయుధం కంటే పవర్‌ఫుల్’



నవతెలంగాణ-మిర్యాలగూడ

సమాచార హకు చట్టం(ఆర్టీఐ) సామాన్యుడి చేతిలో వజ్రాయుధం కన్న పవర్ ఫుల్ అని తెలుగు రాష్ట్రాల సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్ ముఖ్య సలహాదారులు వర్రె వెంకిటేశ్వర్లు పేర్కొన్నారు. ఆదివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడలోని అర్య సమాజ్ ఫంక్షన్ హాల్లో సమాచార హక్కు చట్టంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పారదర్శకమైన పాలన అందించే కాంగ్రెస్‌కు అండగా నిలవాలని కోరారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత, అధికారుల్లో జవాబుదారీతనం కోసం ఆర్‌టీఐ ఎంతో దోహదపడుతోందని అన్నారు. ఈ అవగాహనా సదసదస్సుకు వ్యవస్థాపక అధ్యక్షులు యారమాద కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్రం శ్రీనివాస్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్రె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంతర్జాతీయ న్యాయ సూత్రాలు అవగాహనలు సమాచార హక్కును విలువైన పౌర హక్కుగా గుర్తించిన నేపథ్యంలో పార్లమెంట్ సమాచార హక్కు చట్టాన్ని 2005 నుంచి అమలు చేస్తున్నదని తెలిపారు. ఈ చట్టంలో పేర్కొనబడిన ప్రతి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయంలో ప్రత్యేకంగా ఒక పౌర సమాచార అధికారి ఈ చట్టం పేర్కొన్న విధులను నిర్వహిస్తూ ఉంటారని ఈ చట్టంలో పేర్కొనబడిన ప్రకారం రికార్డులు దస్తావేజులు మెమోలు ఈ-మెయిల్ అభిప్రాయాలు, సలహాలు, పత్రికా ప్రకటనలు, సర్క్యులర్లు, ఉత్తర్వులు, రిజిస్టర్లు, కాంట్రాక్టులు, నివేదిక నమూనాలు, క్రోడీకరించబడిన సమాచార గ్రంథం లిఖితపూర్వకంగా లేదా ఎలక్ట్రానిక్ పద్ధతిలో నిక్షిప్తం చేయబడి ప్రతి అంశం సమాచార అధికారి సెక్షన్-8లో ఇచ్చిన నిబంధనలకు లోబడి సమాచారం కాపీలను అర్జీదారునికి అందజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రజల కొరకు ఏర్పాటు చేయబడిన వ్యవస్థను జవాబు దారితనంతో అవినీతి రహితంగా పని చేయాలంటే ప్రజలు తమ బాధ్యతను సక్రమంగా పోషించాలని కోరారు. అప్పుడు మాత్రమే ప్రజాస్వామ్యం సక్రమంగా అమలవుతుందని ప్రజలందరికీ సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించి వారిని చైతన్య పరిచి సహ చట్టాన్ని సమర్థవంతంగా వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలని సభ్యులను కోరారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డు ఉంటుందని అక్కడి ప్రజా సమాచార అధికారి ఫోన్ నెంబర్ ఉంటుందని ఆప్రభుత్వ కార్యాలయంలోనికి వెళ్లి 10 రూపాయలు చెల్లించి, లేక తెల్ల రేషన్ కార్డు ఉంటే ఒక జిరాక్స్ పెట్టి సెక్షన్6(1) కింద దరఖాస్తు చేసుకుంటే,మండల స్థాయిలో, ఐదు రూపాయలు, జిల్లా, రాష్ట్రస్థాయిలో పది రూపాయలు రుసుం చెల్లించాలన్నారు.ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షురాలు హేమలత,జిల్లా అధ్యక్షులు బైరు సైదులు,మిర్యాలగూడ అధ్యక్షులు ఎండీ ఖలీమ్, మిర్యాలగూడ నియోజకవర్గం అధ్యక్షులు రాం చంద్రారెడ్డి, సాగర్ నియోజకవర్గం అధ్యక్షులు ప్రకాష్,పెద్దవూర మండల అధ్యక్షులు మూల శేఖర్ రెడ్డి, బాల క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఊసరవెల్లి నాయకులను ఓడించండి

నవతెలంగాణ-భువనగిరి



ఊసరవెల్లి చెట్టుకో రంగు మార్చినట్టు పూటకో పార్టీ మారుతున్న నాయకులను ఈ పార్లమెంటు ఎన్నికలలో ఓడించి, ప్రజల మనిషి సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాట్టూరు బాలరాజు విజ్ఞప్తి చేశారు. ఆదివారం భువనగిరి మండలం నమాపల్లి గ్రామ సీపీఐ(ఎం) కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో అవకాశవాద రాజకీయనాయకులను ఓడించి ప్రజల కోసం పోరాటాలు నిర్వహించే ప్రశ్నించే ఉద్యమకారున్ని గెలిపించాలన్నారు. కార్మికులు, కర్షకులు పేదలు పోరాటాల ముద్దుబిడ్డ ఎండి జహంగీర్ ను భువనగిరి పార్లమెంట్ సభ్యుడిగా గెలిపించాలన్నారు. రాజకీయాలు అంటే కోట్లాది రూపాయల డబ్బు సంపాదించుకోవడమే లక్ష్యంగా నేటి రాజకీయ నాయకులు మారిపోయారన్నారు. పదవుల కోసం పూటకో పార్టీ మారుస్తూ పబ్బం గడుపుకుంటున్నారని ఇలాంటి పరిస్థితులలో భువనగిరి పార్లమెంటుకు సీపీఎం అభ్యర్థి ఎండి జహంగీర్ పేద ప్రజల కోసం 35 సంవత్సరాలుగా ప్రభుత్వరంగ పని చేస్తున్నారని తెలిపారు. రైతాంగానికి సాగునీటికోసం నిరాహారదీక్షలు, పాదయాత్రలుచేసి అనేకసమస్యలనుపరిష్క రించిన ఎన్నికలలో అభ్యర్థిగా నిలబెట్టడం జరిగిందని ఈ ఎన్నికలలో జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ప్రజలందరూ ఓటు వేసి అత్యధికమెజారిటీ ఓట్లతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలన్నారు. భువనగిరి పార్లమెంట్ పరిధి లోపరిశ్రమలు, విద్యావైద్యం, ఐటీ,హబ్. గాఅభి వృద్ధి జరగాలంటే ఢిల్లీ పార్లమెంట్‌లో రావి నారాయణరెడ్డి వారాసుడీగా జహంగీర్ కు ఓట్లు వేసిగెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దయ్యాల నర్సింహా, మండలకమిటి సభ్యులు ఎల్లంల వెంకటేశం, రైతు సంఘం జిల్లాకమిటి సభ్యులు జిట్టా అంజిరెడ్డి పార్టీ సీనియర్ నాయకులు బత్తిని దానయ్య, అయిత రాజు, కిష్టయ్య, ఎల్లంల అయిలయ్య, పాల్గొన్నారు.



సామాజిక చైతన్యంలో కళాకారులది కీలకపాత్ర

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

సామాజిక చైతన్యంలో కళాకారులది కీలక పాత్ర అని, సాంస్కృతిక పునరుజ్జీవనం నుండి మొదలుకొని నేటి సమాజం వరకు అనేక మార్పులకు కలా రంగమే దోహద పడిందని, వంద మాటల కన్నా ఒక పాట ద్వారా సమాజంలో మార్పు తీసుకురావచ్చని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మిర్యాలగూడ కళావేదిక ఆధ్వర్యంలో స్థానిక మిర్యాలగూడలోని ఐఎంఏ హాల్లో నిర్వహించిన సినీ స్వరాభిషేకానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పాటలు ఒక సామాజిక మార్పునకే కాక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని పాట పాడడం అనేది ఒక గొప్ప వరంలా కళాకారులు భావించాలని అన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడ బోయిన అర్జున్, పొదిల శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్ జలంధర్ రెడ్డి, మర్రి ఎలియాస్, వెంకన్న గౌడ్, కార్యక్రమ నిర్వహకులు శ్రీనివాస చారి, కందుకూరి సుదర్శన్, సత్యనారాయణ చారి, ఏలే సత్యనారాయణ, సరస్వతి, మౌనిక, విద్యావంతుల వేదిక అంబటి నాగయ్య, సమూహ రైటర్స్ ఫోరం కస్తూరి ప్రభాకర్, కొండల్ రెడ్డి, దాసరి రమణ, వాకర్ అసోసియేషన్ లక్ష్మయ్య, వంగాల సైదాచారి,ట్రాక్ నిర్వాహకులు సత్యపైళ్ల తదితరులు పాల్గొన్నారు.



కొండ బక్కమ్మ మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ కేంద్రంలోని కొండ వెంకన్న మాతృమూర్తి కొండ బక్కమ్మ అనారోగ్యంతో మృతి చెందారు.ఆదివారం ఆమె మృతదేహాన్ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నకిరేకల్ :మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన కందికంటి నడిపి చంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందారు.ఆదివారం ఎస్‌వీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ సంధినేని వెంకటేశ్వరరావు ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆ కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రగడపు నవీన్‌రావు, నాయకులు కందికంటి పెద్ద మేతరివెంకన్న, కందికంటి యాదగిరి, కందికంటి సదల మేతరి వెంకన్న, ఎమ్మార్పీఎస్ నాయకులు నకిరేకంటి అంజయ్య కందికంటి వెంకన్న, ఈశ్వరాచారి, కందికంటి లింగయ్య, అంజయ్య, చిరుముల శ్రీను, మాచర్ల వెంకన్న, మేడిపల్లి రవి పాల్గొన్నారు.



‘సంక్షేమపథకాలను సద్వినియోగం చేసుకోవాలి’

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి పేద కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరి అశోక్ గౌడ్, ఆలేరు మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని కొలనుపాక గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి వచ్చాక దేశాభివృద్ధి జరిగిందని అన్నారు. నూతనంగా నియామకమైన బీజేవైఎం మండల అధ్యక్షుడు కొరుటూరి మధు కుమార్, మండల సోషల్ మీడియా కన్వీనర్ పల్లెర్ల విద్యాధర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి శ్రీను, ఓ బి సి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రమేష్, ఉపాధ్యక్షుడు మాసాపేట రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు భోగ శ్రీనివాస్ ,భూత అధ్యక్షులు పరిధి కరుణాకర్ ,గడ్డం సందీప్, సీనియర్ నాయకులు ములుగు రాజు, అంకం రాజు ,మాధవరెడ్డి ,మిట్టపల్లి భాస్కర్, మిట్టపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం

నవతెలంగాణ-బీబీనగర్

రంజాన్ పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగళ్ రెడ్డి బీబీనగర్ పట్టణ ముస్లిం సోదరులకు ఆదివారం నాడు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసినారు.ముఖ్య అతిదిగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి విందులో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ పండుగను ముస్లిం సోదరులు సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. వారికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోటోళ్ళ శ్యామ్ గౌడ్, జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపిటిసి లో గోలి నరేందర్ రెడ్డి,టంటం భార్గవ్, మల్లగారి శ్రీనివాస్, ఎండి దస్తగిరి, అస్గర్ అలి, అక్బర్, అనేకమంది ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

నూతన ఎంపీపీ ఎన్నిక

- జ్యోతి రాజీనామాతో ఇన్‌చార్జి ఎంపీపీగా నాగటి ఉపేందర్

నవతెలంగాణ-రామన్నపేట



ఎంపీపీ జ్యోతి తన పదవికి రాజీనామా చేయడంతో నూతన ఎంపీపీని ఎన్నుకోవడం అనివార్య మైంది. ఇందుకోసం జిల్లా అధికారులు షెడ్యూల్ విడుదల చేస్తూ ఎంపీటీసీలందరికీ సమావేశానికి రావలసిందిగా నోటీసులను సైతం అందజేశారు. ఈనెల 8న నూతన ఎంపీపీ ఎన్నిక కోసం ప్రత్యేక సమావేశాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ ఇంచార్జ్ ఎంపీపీగా వ్యవహరిస్తున్నారు. తుమ్మలగూడెం ఎంపీటీసీ పూస బాలమణి నూతన ఎంపీపీ గా ఎన్నిక కావడానికి మార్గం సుమగం అయినట్లు సమాచారం. మొత్తం మండల పరిషత్‌లో 15 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. అందులో కాంగ్రెస్ పార్టీకి-7 ఎంపిటిసిలు, సిపిఐ(ఎం)కి మూడు ఎంపీటీసీలు ఉన్నారు. బిఆర్ఎస్ పార్టీకి ఐదుగురు ఎంపీటీసీలు ఉన్నారు. సిపిఐఎం మద్దతు కాంగ్రెస్ పార్టీకి ఇస్తుండడంతో మొత్తం పది ఎంపిటిసిల మద్దతు కాంగ్రెస్ పార్టీకి ఉంది. తుమ్మలగూడెం ఎంపీటీసీ పూస బాలమణి ఎంపీపీ ఎంపిక లాంచనంగా మారింది.

వృద్ధాశ్రమంలో అల్పాహారం, మజ్జిగ పంపిణీ

నవతెలంగాణ-నల్గొండటౌన్



జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్అహ్మద్‌షరీఫ్ జన్మదినం సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు నల్లగొండ జిల్లా జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అల్పాహారం, మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు.ఈ సందర్భంగా ఆ ఫౌండేషన్ జిల్లా మాజీ అధ్యక్షులు గాదె నర్సింహ మాట్లాడారు.నిరుపేదల కడుపులు నింపడానికే డాక్టర్ మునీర్ ఫౌండేషన్ స్థాపించాడని తెలిపారు. ఈ ఫౌండేషన్ ద్వారా అనేక మందికి ఆపదలో ఉన్న రోగులకు రక్తదానం చేసి ఆదుకున్నారన్నారు. ఫౌండేషన్ ద్వారా జిల్లాలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సలహాదారులు జాజాల కృష్ణ, వృద్ధాశ్రమ వ్యవస్థాపకులు పిచ్చమ్మ, ఫౌండేషన్ సభ్యులు రాధాకృష్ణ, ఉదయ్ కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

మౌలానా ఎండి అజీమ్‌కు సత్కారం

నవతెలంగాణ-కేతపల్లి

రంజాన్ మాసంలో నెలవంక కనపడ్డ రాత్రి నుండి తరాబి నమాజ్‌తో పాటు ముస్లింల పవిత్ర గ్రంథమైన ఖురాన్ మజీద్ మౌలానా ద్వారారోజు పఠనం చేస్తారు.ఖురాన్ మొత్తం చదవడం అయిపోయిన రోజు కావున ఆదివారం మజీద్ మౌలానాఎండి అజీమ్‌ను కొత్త బట్టలతో సాల్వ కప్పి పూలదండ వేసి ముస్లిం సోదరులు సత్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎండి యూసుఫ్ జానీ, సయ్యద్ ఇబ్రహీం, అమ్మ ఆఫీస్, ఎస్.కె నాజం అలీ, ఎస్‌కే.జాకీర్, ఎస్‌కే.హుస్సేన్ పాల్గొన్నారు.

విద్యార్థుల నమోదు పెంచేందుకు చర్యలు తీసుకోవాలి

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచుటకు ప్రభుత్వం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి కోరారు.ఆదివారం స్థానిక టీఎస్‌యూటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు నన్నెబోయిన సోమయ్య అధ్యక్షతన జిల్లా కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలలో ఎన్‌రోల్ పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వర్క్‌షాప్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ప్రభుత్వ పాఠశాలలలో ప్రతి సంవత్సరము విద్యార్థుల సంఖ్య నమోదు తగ్గిపోతున్నదని, రాబోయే కొన్ని సంవత్సరాలలో ప్రభుత్వ పాఠశాలలో నమోదయ్యే విద్యార్థుల సంఖ్య జీరో స్థాయికి వచ్చే ప్రమాదం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు .పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచేందుకు ఉపాధ్యాయులు,ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. సూర్యాపేట జిల్లాలో 2023-24 డైస్ గణాంకాల ప్రకారం ఒకటి నుంచి ఐదు తరగతులు విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో 23000 కాగా ప్రవేట్ పాఠశాలలో 36వేల మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ ఆందోళనకరంగా పడిపోతున్నదని ,ప్రస్తుతం ఉన్న వసతులు, టీచర్లతోనే ఎన్రోల్మెంట్ పెంచుకునే అవకాశాలను ఆలోచించాలని కోరారు.ప్రాథమిక పాఠశాలలో తరగతికి కనీససంఖ్య ఉన్నప్పుడే విద్యార్థుల్లో అభ్యసన ప్రక్రియ మెరుగ్గా ఉంటుందని చెప్పారు.ప్రతి తరగతికి కనీస సంఖ్య 15 ఉండాలని సూచించారు.ప్రాథమిక పాఠశాలలో వందమంది విద్యార్థులు ఉండే విధంగా ప్రభుత్వ పాఠశాలలను విలీనం చేసి తరగతి ఒకగది తరగతికి ఒక టీచర్,ప్రధానోపాధ్యాయుడు ఉండే విధంగా ప్రాథమిక పాఠశాలలను అభివృద్ధి చేయాలనే డిమాండ్‌ను ప్రజల నుండి వచ్చే విధంగా చేయాల్సిన బాధ్యతను తీసుకోవాలని పేర్కొన్నారు.ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలను అవసరమున్న చోట ఉన్నత పాఠశాలలుగా అప్‌డేట్ చేయాలని, అవసరం లేని వాటిని ప్రాథమిక పాఠశాలలను డీగ్రేడ్ చేయాలని సూచించారు. 50 లోపు విద్యార్థులు ఉన్నత పాఠశాలల ఆవాస గ్రామంలో ఆరు నుంచి పది తరగతులు చదివే పిల్లల సంఖ్య 75 కిలోమీటర్లలోపు ఉండి మూడు కిలోమీటర్ల దూరంలో మరొక ఉన్నత పాఠశాల ఉన్నట్టయితే ఆ పాఠశాలల్ని కొనసాగించాలా లేదా అనేది ఆలోచించాలని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ పెడతామని తెలియచేశారని,కానీ కొత్త పాఠశాలలు అవసరం లేదని,ఉన్న పాఠశాలలను హేతుబద్ధీకరణ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సీహెచ్.రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్, పౌర స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కేపీ.మంగ,పౌరస్పందన వేదిక జిల్లా అధ్యక్షులు ఆర్.ధనమూర్తి,టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాస్‌రెడ్డి, కె.అరుణభారతి, జిల్లా కార్యదర్శులు ఆర్.దామోదర్, బి.పాపిరెడ్డి, ఎన్.నాగేశ్వరరావు,వి.రమేశ్, ఎన్.సాంబయ్య, డి.లాలు,ఆర్.శ్రీను, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు, ప్రిన్సిపాల్,ఆఫీస్ బేరర్స్, సీనియర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రవాణారంగ కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్



రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని మోటార్ వర్కర్స్ యూనియన్ కార్మిక నాయకుడు షేక్ నయీమ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని 33వ వార్డుకు చెందిన మినీలారీ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షుడు షేక్‌ఖాశీం పక్షవాతంతో నాలుగేండ్లుగా మంచానికే పరిమితమయ్యాడు. దీంతో ఆ అసోసియేషన్ నుండి రంజాన్ పండుగ సందర్భంగా రూ.8 వేల ఆర్థికసాయాన్ని ఆ సంఘం అధ్యక్షులు,మోటార్ వర్కర్స్ యూనియన్ కార్మిక నాయకుడు షేక్ నయీమ్ వారి కుటుంబసభ్యులకు అందజేశారు. నాలుగేండ్లుగా ఖాశీం కుటుంబానికి సహకారం అందజేస్తున్నామన్నారు. ప్రభుత్వం రవాణారంగ కార్మికుల సంక్షేమం కొరకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేసి వారిని ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ షేక్‌రఫీ, షేక్‌మదర్సా, షేక్ అబ్బు, షేక్‌ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

హద్దు మీరుతున్న ఆర్‌ఎంపీల వైద్యం !

- విచ్చలవిడిగా యాంటీబయోటిక్స్ వినియోగం
- ప్రయివేట్ హాస్పిటల్స్‌తో కమీషన్ దందాలు

నవతెలంగాణ-నల్లగొండటౌన్

పల్లెల్లో ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా ముందుగా గుర్తొచ్చేది ఆర్‌ఎంపీ డాక్టర్లే. దేవుళ్లను ఎంతగా నమ్ముతారో అంతకన్నా ఎక్కువగా గ్రామాల్లో ఆర్‌ఎంపీలను నమ్ముతారు. కుటుంబంలో ఎవరికీ ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా ఆర్‌ఎంపిల దగ్గరకు పరుగెత్తుకుని వెళ్తారు. అయితే ఆ గుడ్డి నమ్మకమే ఆర్‌ఎంపీలకు కాసుల వర్షం కురిపిస్తుండగా కొన్నిసార్లు రోగుల ప్రాణాల మీదకు తెచ్చిపెడుతుంది. పల్లెల్లో ఆర్‌ఎంపీల క్లినిక్‌లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తుండగా ఓ తెలుగు సినిమాలో చూసినట్లు అర్హత లేని శంకర్ దాదా ఎంబీబీఎస్ డాక్టర్లు ఇంజక్షన్ల దగ్గర నుండి మొదలుకొని సున్తీ వంటి చిన్నపాటి ఆపరేషన్లు



వరకు ఎంచక్కా చేసేస్తున్నారు. మరికొందరు అదే క్లినిక్‌కు అనుబంధంగా మెడికల్‌షాప్స్, పాథాలజి లాబ్స్ నిర్వహిస్తూ రోగ నిర్ధారణ పరీక్షలు చేసేస్తున్నారు.



విచ్చలవిడిగా యాంటీబయోటిక్స్ వినియోగం

కొందరు ఆర్‌ఎంపీ యాంటీబయోటిక్స్‌తో పాటు స్టెరాయిడ్స్ వంటి వాటిని రోగులకు ఇస్తున్నారు అనేది బహిరంగ రహస్యమే. స్పెషలైజేషన్ చేసి అన్ని అర్హతలు ఉన్న డాక్టర్లు మాత్రమే రాయాల్సిన మందులను గ్రామాల్లో ఆర్‌ఎంపీలు రెఫర్ చేయడం ఆందోళన కలిగిస్తుంది. అంతటితో ఆగని కొందరు ఆర్‌ఎంపీలు అర్హత లేకున్న ప్రిస్కిప్షన్ రాయడంతో పాటు ప్రథమ చికిత్సకు వచ్చే రోగులకు ఇంజక్షన్లను ఇస్తున్నారు.ఆర్‌ఎంపీల దగ్గరికి వచ్చిన వారి ఆరోగ్య స్థితిపై పూర్తి అవగాహన లేకుండా ఇస్తున్న మందులు భవిష్యత్‌లో అనేక దుష్పరిణామాలకు కారణమవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.కేవలం ప్రథమ చికిత్స మాత్రమే అందించాల్సిన ఆర్‌ఎంపీలు పరిధికి మించి వైద్యం చేయడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

ప్రయివేట్ ఆస్పత్రులతో కమీషన్ దందాలు

రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత అత్యధికంగాప్రయివేట్ ఆస్పత్రులతో పాటు మెడికల్ టర్నోవర్‌కు నల్లగొండ జిల్లా కేంద్రంగా ఉంది.జిల్లాలో ఉన్న కొన్ని ప్రయివేట్ ఆస్పత్రులతో పాటుగా ప్రయివేట్ దయాగ్నస్టిక్ సెంటర్స్, పాథాలజీ ల్యాబ్స్‌తో కుమ్మక్కైన ఆర్‌ఎంపీలు కమీషన్ దందాలకు తెరలేపారు.ప్రథమ చికిత్సకై వచ్చిన వారికి లేని రోగాలను అంటగట్టి ప్రైవేట్ ఆస్పత్రుల పాలు చేస్తున్నారు.రోగం చిన్నదే అయినా ఆ భయాన్ని పెద్దగా చూపి రూ.లక్షల్లో గుంజుతున్నారు.ఒక్కో పేషెంట్‌ను రెఫర్ చేస్తే రోగాన్ని బట్టి 40శాతం నుండి 60 శాతం కమీషన్ ఆర్‌ఎంపీలకు ఇస్తూ మరికొందరు పేషెంట్లను తీసుకువచ్చే విధంగా యాజమాన్యాలు ప్రోత్సహిస్తున్నాయి.

కఠిన చర్యలు అవసరం...

ప్రథమచికిత్స ముసుగులో అర్హతకు మించిన వైద్యం చేస్తూ యాంటీబయాటిక్స్ స్టెరాయిడ్స్ వంటి వాటిని వాడుతున్న ఆర్‌ఎంపీల పట్ల కఠినంగా వ్యవహరించాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి.ఏదైనా అనర్థం జరిగినప్పుడే మాత్రమే మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్లు రైడ్స్ చేస్తున్నారని మిగిలిన సందర్భాలలో కనీసం పట్టించుకోవడం లేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇకనైనా ఆఫీసర్లు ఇలాంటి శంకర్‌దాదా ఎంబీబీఎస్‌లపై ఉక్కుపాదం మోపాలని పలువురు కోరుతున్నారు.

ఆర్‌ఎంపీ, పీఎంపీల వ్యవస్థపై ఫోకస్
టీఎస్ మెడికల్ కౌన్సిల్ హెచ్చరిక

నకిలీ వైద్యులపై ఉక్కుపాదం మోపుతామని స్టేట్ మెడికల్ కౌన్సిల్ ఇదివరకే స్పష్టం చేసింది. ప్రథమ చికిత్స పేరిట విచ్చలవిడిగా యాంటీ బయోటిక్స్,స్టెరాయిడ్స్ ప్రయోగిస్తే నేషనల్ మెడికల్ కమిషన్ యాక్ట్ ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించింది.ఫస్ట్ టైమ్ పట్టు బడితే రూ.5 లక్షల ఫైన్, ఒక సంవత్సరం జైలుశిక్ష ఉంటుందని అదేవిధంగా ప్రభుత్వ అనుమతి లేకుండా ల్యాబ్‌లు, ఫార్మసీలను నిర్వహిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించింది.

డీఆర్‌డీఏ మాజీ పీడీపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

- దళిత ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తే సహించం

నవతెలంగాణ-చివ్వెంల

గతంలో సూర్యాపేట జిల్లా డీఆర్డీఏ పీడీగా పనిచేసిన సుందరి కిరణ్‌కుమార్‌పై కేవీపీఎస్ పోరాట ఫలితమే చివ్వెంల పోలీస్‌స్టేషన్‌లో ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైందని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటగోపి తెలిపారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ 2023 సంవత్సరం సెప్టెంబర్ నెలలో చివ్వెంల మండలంలో జరిగిన ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ సందర్భంగా మండల కేంద్రంలో జరిగిన సామాజిక తనిఖీ సభలో ఏపీఓగా పనిచేస్తున్న ఇరుగు నాగయ్యను డీఆర్డీఏ మాజీ పీడీ కిరణ్‌కుమార్ సభలో అవమానపరిచే విధంగా, దళిత ఉద్యోగి ఆత్మగౌరవం దెబ్బతినే విధంగా 'నీకు ఈ వేదిక మీద కూర్చునే అర్హత లేదు.. వేదిక దిగి కింద కూర్చోపో' అంటూ మండలంలోని ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ సిబ్బంది అందరి ముందు అవమానించారన్నారు..దీంతో అప్పుడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదన్నారు.కేవీపీఎస్ ఆధ్వర్యంలో డీఆర్‌డీఏ మాజీ పీడీపిఐ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కేవీపీఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్ వెంకట్రావుకు వినతిపత్రం అందజేశామన్నారు.అనంతరం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్, జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌లకు ఫిర్యాదు చేశామన్నారు. అప్పటి ప్రభుత్వం అతనిపై చర్యలు తీసుకోవడంలో వెనకడుగు వేసిందని,జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ప్రస్తుతం పోలీస్‌స్టేషన్‌లో సుందరికిరణ్‌కుమార్ అట్రాసిటీ కేసు నమోదైందన్నారు.

మర్రి వెంకటేశం విగ్రహావిష్కరణలో పాల్గొన్న దైద రవీందర్



నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలం సుంకేనపల్లి గ్రామ ఎంపీటీసీ మర్రి వెంకటేశం ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆదివారం విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని విగ్రహానికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైదరవీందర్ పూలమాల లేసి నివాళులర్పించారు.అనంతరం సీనియర్ కాంగ్రెస్ నాయకులు మృతి చెందడంతో ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య, గుండ్రాంపల్లి ఎంపీటీసీ పద్మకుమార్, సింగిల్ విండో డైరెక్టర్ రామ్‌చంద్రు, రేబాక స్వామి, మధు, ఐలయ్య, నరసింహ, లింగస్వామి, శంకరయ్య, నాగవాచారి, ఉషయ్య, నర్సింహ,యూత్ కాంగ్రెస్ నాయకుడు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పూలే,అంబేద్కర్ జన జాతరను జయప్రదం చేయండి

- 13న ఎంవీఎన్ ట్రస్ట్ భవనంలో రక్తదాన శిబిరం
- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-నల్లగొండటౌన్



పూలే, అంబేద్కర్ జన జాతరను జయప్రదం చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున కోరారు.ఆదివారం జిల్లాకేంద్రంలోని దొడ్డి కొమురయ్య భవనంలో సెమినార్ కరపత్రాలను విడుదల చేశారు. మహనీయుల జయంతులను పురస్కరించుకొని ఏప్రిల్ 13న స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డి విజ్ఞానకేంద్రం ట్రస్టు భవనంలో ఉదయం 10 గంటలకు రక్తదాన శిబిరం, సెమినార్ జరుపుతున్నట్లు తెలిపారు. ఏప్రిల్11 మహాత్మా జ్యోతిబాపూలే జయంతి ఏప్రిల్ 14 డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతులు పురస్కరించుకొని కేవీపీఎస్ ఆధ్వర్యంలో పూలే, అంబేద్కర్ జన జాతర నిర్వహించి నల్లగొండ ప్రభుత్వ దవాఖానలో రక్తదానం చేయనున్నట్టు తెలిపారు. ఈ సెమినార్ ముఖ్యఅతిథిగా అంబటి నాగయ్య, సామాజిక విశ్లేషకులు, రక్తదాన శిబిరం ప్రారంభకులు డాక్టరు ధరణిధర్, అతిధులుగా టీఎన్జీవోఎస్ జిల్లా ప్రెసిడెంట్ సెక్రటరీ మురళి, శేఖర్‌రెడ్డి,యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎడ్ల సైదులు, వివిధ సామాజిక సంఘాల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొంటారని తెలిపారు.77 ఏండ్ల స్వాతంత్ర్యం, దళిత ప్రజల స్థితిగతులు నేడు మతోన్మాద ప్రభావాలు అంశంపై సెమినార్ ఉంటుందని తెలిపారు. ప్రజలు స్వేచ్ఛ సమానత్వంలుగా జీవించే హక్కుకు భంగం కలిగించే పరిస్థితులు కనపడుతున్నాయన్నారు.ప్రజల సమస్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, ప్రభుత్వాలు ప్రజల సమస్యలు పరిష్కరించడం లేదని తెలిపారు.ముఖ్యంగా దళితులు, గిరిజనులు, మైనారిటీలు, అల్పసంఖ్యాక వర్గాల ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా పాలకులు పూనుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గాదె నర్సింహ, రవీందర్, నాయకులు రవి, సుదర్శన్,ప్రభాకర్,జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

1682 కుటుంబాలకే వంద రోజుల పని

- లక్ష్యం చేరని ఉపాధి పనులు..
- కూలీలకు 100 రోజుల పని కల్పించడంలో అధికారుల నిర్లక్ష్యం
- జాబ్ కార్డులను సద్వినియోగం చేసుకోలేక పోతున్న కూలీలు
- 64.89 లక్షల పనిదినాలకు 55 లక్షల పనిదినాలు పూర్తి



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ఉపాధి హామీలో భాగంగా జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి వందరోజుల పని కల్పించాల్సి ఉండగా కేవలం 1682 కుటుంబాలకే వంద రోజుల పని కల్పించి లక్ష్యానికి దూరంగా మారారు. గ్రామీణ ప్రాంత నిరుపేదలకు ఉపాధి కల్పించి,వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది.ఈ చట్టంలో జిల్లాలో మందకొండిగా సాగుతూ ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగార్చుతున్నది. యాసంగి వరి నాట్ల అనంతరం పల్లెల్లో వ్యవసాయ పనులు అంతగా లేనప్పుడు కూలీలు ఉపాధి హామీ పనుల వైపు చూస్తారు. కాని ఈ ఏడాది అధికారులు అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చలేక పోయారు.ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లావ్యాప్తంగా 64.89 లక్షల పనిదినాలు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 55 లక్షల పనిదినాలు కల్పించి రాష్ట్రంలోనే 13వ స్థానంలో కొనసాగుతున్నారు.ఈ ఏడాది లో 1,83,547 కుటుంబాలకు అధికార యంత్రాంగం పని కల్పించింది. ఇందులో 1682 కుటుంబాలకే వందరోజుల పని కల్పించారు.

ఉపాధి లక్ష్యం 64.89 లక్షల పనిదినాలు..

సూర్యాపేట జిల్లాలో ఉపాధి హామీ పనులు లక్ష్యం చేరేలా లేదు. జిల్లా పరిధిలో 475 గ్రామ పంచాయతీల వారీగా పనులను గుర్తించిన యంత్రాంగం 64.89 లక్షల పని దినాలు కూలీలకు కల్పించడమే లక్ష్యంగా చర్యలు చేపట్టారు. జాబ్‌కార్డు ఉన్న వారందరికీ పనులు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందించారు.కానీ ఆర్థిక సంవత్సరం పూర్తయ్యే నాటికి 55 లక్షల పనిదినాలు మాత్రమే కల్పించారు.84.75 శాతం లక్ష్యం చేరుకున్నారు.

3,46,086 కూలీలకు మాత్రమే పని..

జిల్లాలోని 23 మండలాల పరిధిలో జాబ్‌కార్డు కలిగిన కుటుంబాలు 2,61,192 ఉండగా, 5,69,350 మంది కూలీలు ఉన్నారు. 2023-24 సీజన్‌లో 1,83,547 కుటుంబాల్లో 3,46,086 మంది కూలీలు పని కల్పించారు.ఈ ఆర్థిక సంవత్సరంలో 159.17 కోట్ల రూపాయిలు ఉపాధి హామీలో ఖర్చు చేయగా 96.45 కోట్ల రూపాయలు కూలీలకు వేతనంగా చెల్లించారు.జిల్లావ్యాప్తంగా ఈ ఆర్థిక సంవత్సరంలో కేవలం1682 కుటుంబాలకు వంద రోజుల పనిని కల్పించారు.రెండు సంవత్సరాల క్రితం వరకు జిల్లాలో ఏటా 20 వేలకుపైగా కుటుంబాలకు వంద రోజులపాటు పనులను కల్పించగా,గత రెండేండ్లుగా కూలీల సంఖ్య ఐదు వేలకూ మించి పెరగకపోవడం గమనార్హం.

తూతూ మంత్రంగా జెడ్పీ సమావేశం



- తాగునీటి సరఫరా, ధాన్యం కొనుగోలుపై చర్చ

నవతెలంగాణ-నల్గొండటౌన్

నల్లగొండ జిల్లా సర్వసభ్య సమావేశం ఆదివారం నల్గొండ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జెడ్పీ చైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి అధ్యక్షతన తూతూమంత్రంగా జరిగింది.సమావేశంలో వేసవిలో ప్రజలకు తాగునీటి సరఫరా,వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, ధాన్యం సేకరణ తదితర అంశాలపై చర్చించారు. ఈ వేసవిలో జిల్లా ప్రజలకు తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు సరఫరా చేయాలని పలువురు జెడ్పీటీసీ కోరారుఇందుకు సంబంధిత శాఖల అధికారులు స్పందిస్తూ తాగునీటి విషయంలో ఎప్పటికప్పుడు తగుచర్యలు తీసుకుంటున్నామని వివరించారు. అనంతరం వ్యవసాయ శాఖ సమీక్షలో రైతుబంధు పథకం పై సభ్యులు అడిగిన ప్రశ్నలకు వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రవణ్ సమాధానం ఇచ్చారు.సివిల్ సప్లై సమీక్షలో భాగంగా జిల్లావ్యాప్తంగా 370 ధాన్యం కొనుగోలుకేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయడానికి నిర్ణయించామని, ప్రస్తుతం 250కి పైగా సెంటర్లు ప్రారంభించామని, ఈ యాసంగిలో 5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తున్నామని సభ్యులకు తెలిపారు.వైద్యంపై సమీక్ష సందర్భంగా నల్గొండ జిల్లావ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడదెబ్బ తగలకుండా తీసుకునే జాగ్రత్తలకు సంబంధించి జిల్లా వైద్యాధికారి కొండల్‌రావు సభ్యులకు తెలియజేశారు. ఈ సందర్భంగా వడదెబ్బ తగలకుండా ఉండడానికి ఏం చేయాలి ఏం చేయకూడదనే అంశాలకు సంబంధించి జెడ్పీ చైర్మెన్ నరేందర్, సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి ,జెడ్పీటీసీలు, ఎంపీపీలతో కలిసి గోడపత్రికను విడుదల చేశారు.ఐదు సంవత్సరాలలోపు పిల్లలు 65 సంవత్సరాలు దాటిన పెద్దలు వడదెబ్బకు గురయ్యే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని, వడదెబ్బకు గురికాకుండా జిల్లావ్యాప్తంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచామన్నారు.స్థానిక సంస్థల సభ్యులు సైతం వడదెబ్బకు సంబంధించి గ్రామాలలో అవగాహన పెంచాలని కోరారు. ఈ సమావేశంలో డీఆర్డీఏ, విద్యాశాఖ, సంక్షేమ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి సమస్యలపై చర్చించారు. జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి సంబంధిత శాఖల అధికారులతో పాటు, జెడ్పీటీసీలు, ఇతర సభ్యులు హాజరయ్యారు.